ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అనంతపురం fb.com/vaartha

Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-2-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 24 పేజీలు: 08+4 వెల: 6.50

**2వేలమంది యుఎస్ ఎయిడ్ ఉద్యోగులపై ట్రంప్ వేటు**

**భారతీయ వంటకాల్లో 'మఖానా' సూపర్‌ఫుడ్: ప్రధాని**

# ప్రజల మేలుకే 'సూపర్ సిక్స్'



సోమవారం ఉభయసభలనుద్దేశించి ప్రసంగిస్తున్న గవర్నర్ నజీర్



గవర్నర్ ప్రసంగాన్ని పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

## జీవన ప్రమాణాలు పెంచే పలు సంక్షేమ పథకాలు

### గత ప్రభుత్వం నిలిపిన 93 కేంద్ర పథకాల్లో 74 పునరుద్ధరించాం

### రూ.2.68 లక్షలకు పెరిగిన తలసరి ఆదాయం

### ఉభయసభల ప్రసంగంలో గవర్నర్ నజీర్

### అసెంబ్లీలో 11వ బ్లాక్‌కు పరిమితమైన వైఎస్సార్సీసభ్యులు

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టామని, అర్హులైన అందరికీ సొంతిల్లు ఉండాలనేది మా ఆకాంక్ష అని గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ అన్నారు. ప్రజలకోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైందని సోమవారం ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైందని, గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం ఎంతో నష్టపోయిందని గవర్నర్ వ్యాఖ్యానించారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు >>2

# వైఎస్సార్సీకి ప్రతిపక్ష హోదా రాదు..

### ఆ పార్టీ సభ్యులు హుందాగా వ్యవహరించాలి: డి.సిఎం పవన్

**విజయవాడ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిపక్ష హోదా అడిగితే ఇచ్చేది కాదని ప్రజలు ఇస్తేనే వస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అత్యధిక మెజార్టీలో రెండో స్థానంలో ఉన్న పార్టీకి ప్రతిపక్ష హోదా ఇస్తారన్నారు. ఈ విషయంలో వైకాంగ్రెస్‌పార్టీ సభ్యులు హుందాగా ప్రవర్తించాలని హితవు పలికారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మీడియా పాయింట్ వద్ద పవన్ మాట్లాడారు. వైకాపా సభ్యులు ప్రతిపక్ష హోదా కోరుతున్నారు. సభలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన మాకంటే ఒక్క సీట ఎక్కువ వచ్చినా వాళ్లకి ఆ హోదా దక్కేది. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే సభను



సోమవారం మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

అడ్డుకుంటామని చెప్పడం సరికాదు. ప్రజలు ఇచ్చిన 11 సీట్లను గౌరవించి అసెంబ్లీకి రండి. సమస్యలు , ప్రభుత్వ లోటుపాట్లు తెలియజేయండి. సంఖ్యకు అనుగుణంగా స్పీకర్ సమయం కేటాయిస్తారు. వైకాపా సభ్యులు హుందాగా ప్రవర్తించాలి. సభకు రాగానే ఆందోళన చేయడం ఆ పార్టీ దిగజారుడు తనానికి నిదర్శనం. ఫిక్స్ అయిపోండి 11 సీట్లతో ఈ ఐదేళ్లు వైకాంగ్రెస్‌కు ప్రతిపక్ష >>2

# 5 ఎమ్మెల్సీ సీట్లకు మార్చి 20న పోలింగ్

### అదే రోజు సాయంత్రం కౌంటింగ్

### షెడ్యూలు విడుదల చేసిన సిఇసి

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ప్రస్తుతం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా ఉన్న ఐదుగురు సభ్యుల పదవీ కాలం మార్చి 29లోగా ముగియనుంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 3వ తేదీన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. మార్చి 20వ తేదీన పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం కౌంటింగ్ ఉంటుంది.

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన జంగా కృష్ణ మూర్తి, రామారావు, అశోక్ బాబు, యనమల రామకృష్ణుడు, తిరుమలనాయుడు పదవీ కాలం మార్చి 29తో ముగియనుంది. ఈ నేపథ్యంలోనే ఎన్నికలు నిర్వహిస్తున్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో సంఖ్యాబలం దృష్ట్యా ఎన్నికలు జరగనున్న ఐదు ఎమ్మెల్సీ స్థానాలు కూడా ఎన్డీఏ కూటమి ఖాతాలో చేరే అవకాశం ఉంది. అయితే ఎన్డీఏ కూటమిలోని టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు ఈ ఐదు సీట్లు ఎలా పంచుకుంటాయనేదీ ఆసక్తికరంగా మారింది. బీజేపీ కూడా ఎమ్మెల్సీ స్థానం కోరుతుందా, లేక టీడీపీ, జనసేన పార్టీలకు వదిలేస్తుందా అనేది చూడాల్సి ఉంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవుల కోసం కూటమిలో ఆశావహుల సంఖ్య అధికంగా ఉంది. పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం స్థానాన్ని జనసేన అధినేత >>2


# మరింతగా వాట్సాప్ గవర్నెన్స్

### ప్రజలకు అవగాహన పెంచండి

### త్వరలో 500 సేవలకు విస్తరణ

### బెల్టు షాపులను ఉపేక్షించొద్దు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సెల్ ఏర్పాటు చేసి, వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రజలు విస్తృతంగా ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ల కార్యాలయాల్లో ప్రత్యేకంగా ఈ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు 500 సేవలు కల్పించనుందని తెలిపారు. సోమవారం సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాట్సాప్ గవర్నెన్స్ అమలు ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాట్సాప్ గవర్నెన్స్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి వారు ఈ సేవలను విస్తృతంగా ఉపయోగించుకునేలా చేయడంపై అధికారులందరూ ప్రత్యేక దృష్టి కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్లందరూ ఈ విషయంలో కీలకంగా పనిచేయాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వాట్సాప్ గవర్నెన్స్ కోసం ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి, ఆయా జిల్లాల్లో వాట్సాప్ గవర్నెన్స్ అమలును పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు చాలా సులభతరంగా అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని, ఇందులో వాట్సాప్ గవర్నెన్స్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల్లో ప్రభుత్వ సేవలు వాట్సాప్ ద్వారా సులభంగా పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించేలా క్యూఆర్ కోడ్ ప్రదర్శించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా



సోమవారం సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజల నుంచి వినతులు, వాటి పరిష్కారాలు కూడా మెరుగవ్వాలన్నారు. అలాగే ప్రభుత్వానికి ప్రజలు చెల్లించాల్సిన బిల్లులు కూడా వాట్సాప్ ద్వారా విరివిగా జరిగేలా చూడాలని ఆ దిశగా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. చాలా మంది ప్రజల్లో వాట్సాప్ గవర్నెన్స్ ఎలా ఉపయోగించాలో సరైన అవగాహన లేదని, వారిలో అవగాహన పెంచేలా ప్రసార మాధ్యమాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. గ్రామ, వార్డ్ సచివాలయాల్లో కూడా ఆ ప్రాంత ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ పట్ల అవగాహన కల్పించే ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి ఇంట్లోనూ ఒక ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ నిపుణులు ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు.

**డ్రోన్ పెట్రోలింగ్‌తో శాంతిభద్రతల పర్యవేక్షణ**

డ్రోన్ పెట్రోలింగ్ శాంతిభద్రతల పర్యవేక్షణలో టెక్నాలజీని విరివిగా వాడుకుని సత్ఫలితాలు సాధించాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. పోలీసు గస్తీకి సమాంతరంగా డ్రోన్లను విరివిగా ఉపయోగించుకుని డ్రోన్ పెట్రోలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దానివల్ల పోలీసులకు గస్తీ ప్రక్రియ మరింత సులభతరమవ్వడమే కాకుండా సత్ఫలితాలు కూడా వస్తాయన్నారు. ఆర్టీజీఎస్‌లో డేటా లేక్ ఏర్పాటు ప్రక్రియలో భాగంగా జరుగుతున్న డేటా అనుసంధాన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సీఎం సూచించారు. మనకు నూతన సాంకేతికత ఆశ్చర్యంగా ఉన్నా, తద్వారా ఎంత మంచి జరుగుతుందో గుర్తించాలన్నారు. డ్రోన్ పెట్రోలింగ్‌ను అవసరమన్నారు. ఈవిషయంలో ఆయా విభాగాలు శ్రద్ధ పెట్టాలన్నారు.

**ఆర్టీసీ బస్సులన్నిటికీ జీపీఎస్ ఉండాలి**


రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులన్నిటికీ జీపీఎస్ వ్యవస్థ ఉండాలని సీఎం సూచించారు. తద్వారా ప్రయాణీకులకు తాము >>2



## ఎపి ఫైబర్‌నెట్ ఛైర్మన్ జివి రెడ్డి రాజీనామా

### ఎండి దినేష్ కుమార్ బదలీ

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఫైబర్‌నెట్ ఛైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో ఫైబర్‌నెట్ ఛైర్మన్ పదవితో పాటు టీడీపీ ప్రాథమిక సభ్యత్వం, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పదవి నుంచి తప్పుకుంటున్నట్లు తెలిపారు. ఈ మేరకు >>2



## వల్లభనేని అక్రమాలపై విచారణకు 'సిట్'

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అక్రమాలపై సిట్ ఏర్పాటు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అక్రమ మైనింగ్, భూకబ్జాలు తదితర వ్యవహారాలపై నలుగురితో సిట్ ఏర్పాటు చేసింది. ఏలూరు రేంజి ఐజీ జీవీజీ అశోక్ కుమార్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం, ఏలూరు ఎస్పీ ప్రతాప్ శివకిషోర్, తూర్పు గోదావరి ఎస్పీ నరసింహా కిషోర్‌లకు సిట్‌లో చోటు కల్పించింది. అక్రమ మైనింగ్ >>2

### అసెంబ్లీకి వెళ్లినా.. మానినా..

# ప్రజా సమస్యలపై పోరాడుతాం



**ప్రతిపక్షహోదా ఇవ్వకపోవడం చాలా అన్యాయం**

**ఇక ప్రజల్లోనే ఉంటాం: మాజీ సిఎం జగన్**

**విజయవాడ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీకి వెళ్ళినా,వెళ్ళకున్నా ప్రజా సమస్యలపై పోరాడతామని ఏపీ మాజీ సీఎం,వైకాంగ్రెస్‌పార్టీ నేత వైఎస్ జగన్ స్పష్టం చేసారు.అసెంబ్లీలో కూటమికి అధికార పక్షానికి వ్యతిరేకంగా ఉన్న తమ పార్టీకి ప్రతిపక్షహోదా ఇవ్వమంటున్నామన్నారు. ఇది ప్రజాస్వామ్యం కల్పించిన హక్కు, దాని కోసం చట్టసభలో పోరాడుతున్నాం.సభను బాయ్‌కాట్ చేస్తే పారిపోవడం అనుకోవడం కూటమి పక్షాల అజ్ఞానమన్నారు.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన తొలి రోజే సమావేశాలను వైకాంగ్రెస్ బాయ్ కాట్ చేసింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గవర్నర్ ప్రసంగం సమయంలో తమకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ నినాదాలు చేసి ఆ తర్వాత పోడియం వద్ద నిరసనం వ్యక్తం చేసిన వైసీపీ ఎమ్మెల్యేలు, అనంతరం గవర్నర్ ప్రసంగం కొనసాగుతుండగానే బాయ్‌కాట్ చేసి వెళ్లిపోయారు. ఇక తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమైన వైఎస్‌జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుపై కీలక వ్యాఖ్యలు చేశారు. వైకాంగ్రెస్ పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం లేనందున అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకూడదని వైసీపీ నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీకి వెళ్లినా, వెళ్లకున్నా ప్రజా సమస్యలపై పోరాటం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. నేనింకా ముప్ఫై ఏళ్ల పాటు రాజకీయాల్లో వుంటాను అని మరోసారి వ్యాఖ్యానించారు వైఎస్ జగన్ నాతో పాటు వుండేవాళ్ళు నా వాళ్లు, 2028 ఫిబ్రవరిలో జమిలి ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. ఆ ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలి పేదలకు వైసీపీ ఇచ్చిన ఇళ్ల స్థలాలు వెనక్కి తీసుకోవడం కుదరదు. ఎక్కడైనా అలాంటి సంఘటలను జరిగితే వారికి అండగా ఉండాలని సూచించారు. గతంలో అసెంబ్లీకి చంద్రబాబు రాని సమయం లో కూడా ఆయన సభలో ఉంటే బాగుండేదని చెప్పా. వాళ్లేమో సభలో వైసీపీ లేకుండా నడపాలని చూస్తున్నారు. ఏది ఏమైనా ప్రజా సమస్యలపై ప్రజా క్షేత్రంలో పోరాడిలి అంటూ వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పిలుపునిచ్చారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం మీద వ్యతిరేకత తీవ్రంగా ఉంది. మనం యుద్ధ రంగంలో ఉన్నాం. విజయం దిశగా అడుగులు వేయాలి. ప్రజా సమస్యల విషయంలో రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు జగన్ నిజాయితీగా చిత్తశుద్ధితో ప్రజల తరపున పోరాటం చేయాలి. ప్రజలకు తోడుగా ప్రజల్లో ఉంటే గెలుపు సాధించినట్టే. అందుకనే ప్రజాసమస్యలపై పోరాటంలో వెనుకడుగు వేయొద్దు అన్నారు. ఈ ప్రభుత్వాన్ని చూసి భయపడాల్సిన అవసరం లేదు. ప్రతి ఒక్కరికి నేను భరోసా ఇస్తున్నాను. అండగా ఉంటాను. ప్రతిపక్షంలో మన సమర్థతను నిరూపించుకోవడానికి ఇదొక అవకాశం >>2

## ఆ ఊరికి అంబులెన్సొచ్చింది..

### హర్షం వ్యక్తం చేసిన ప్రజలు




**హిరమండలం(శ్రీకాకుళం జిల్లా), ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా గిరిజన గ్రామాల్లో డోలీ బాధల నుంచి ఉపశమనం లభించింది. మారుమూల గ్రామాలలో ప్రజలకు రోగం వస్తే డోలీయే వారికి దిక్కు. అటువంటి డోలీ కష్టాలు తీరనున్నాయి. ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో వెండర్ వ్యవస్థ ద్వారా రహదారి నిర్మాణాలు చేపట్టారు. ఇదే తరహాలో ఐటీడీఏ పరిధిలో సీసీరహదారులు, బీటీరోడ్లు నిర్మాణాలు చేపట్టారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, >>2



సోమవారం అసెంబ్లీ హాల్లో స్పీకర్ అయ్యన్న పాత్రుడు అధ్యక్షతన జరిగిన బిఎసి సమావేశ దృశ్యం

# మార్చి 19వరకు అసెంబ్లీ

### బిఎసిలో నిర్ణయం

**సచివాలయం,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** వచ్చే నెల 19వరకు అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. సోమవారం అసెంబ్లీలో ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు సమావేశం కాగా గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయ సభల నుద్దేశించి బడ్జెట్‌పై ప్రసంగించారు.అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన అసెంబ్లీ మీటింగ్ హాల్లో జరిగిన బిఏసి సమావేశంలో పైవిధంగా నిర్ణయించారు.కనీసం 15రోజులకే తగ్గకుండా చర్చలు జరగాలని,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు.అవసరమైన పక్షంలో మరో రెండు రోజుల పొడిగింపు >>2

# వాకౌట్ చేసిన వైఎస్సార్సీ

### గవర్నర్ ప్రసంగం ఆరంభంలోనే నినాదాలు చేస్తూ అసెంబ్లీ నుంచి బయటకు..

**విజయవాడ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ నుంచి వైసీపీ వాకౌట్ చేసింది.ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తున్నారు.ఈ క్రమంలో అసెంబ్లీలో వైఎస్సార్సీపీ సభ్యులు ఆందోళనకు దిగారు అసెంబ్లీలో ప్రతిపక్షాన్ని గుర్తించండంటూ నినాదాలు చేసారు. ప్రజల గొంతుక వినిపించాలంటే ప్రతిపక్ష హదా ఇవ్వాల్సిందే అంటూ నిరసనకు దిగారు. అనంతరం గవర్నర్ ప్రసంగాన్ని వ్యతిరేకిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. ప్రతిపక్షంగా గుర్తించాలని గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ప్రసంగం సమయంలో వైకాంగ్రెస్ పార్టీ సభ్యుల నినాదాలు చేసారు.11 నిమిషాల పాటు అసెంబ్లీలో నినాదాలు చేసి వెళ్లిపోయిన జగన్మోహన్ రెడ్డి, వైకాంగ్రెస్ పార్టీ సభ్యులు. గవర్నర్ ప్రసంగాన్ని బాయ్ కాట్ చేసి వెళ్లిపోతున్నట్లు పార్టీ నేతలు జగన్, బొత్స సత్యనారాయణలు వ్యాఖ్యానించారు.వారిని అనుసరించి ఇతర వైకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బయటకు వచ్చేసారు.

25-02Pg3exHMNWJQEKCR.qxd:25-02Pg3exHMNWJQEKCR.qxd 25/02/25 11:42 PM Page 1



## సిఎంపై అనుచిత వ్యాఖ్యలు: శ్రీధర్‌రెడ్డిపై కేసు

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబు పై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసిపి కార్యకర్త అవుతు శ్రీధర్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేసారు.శ్రీధర్ రెడ్డి మీద నీ।ళి నమోదు చేసిన విజయవాడ సూర్యరావుపేట పోలీసులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన శ్రీళిదిశి సోషల్ మీడియా కార్యకర్త అవుతు శ్రీధర్ రెడ్డి.।గి యాక్ట్ 2008 ప్రకారం కేసు నమోదు చేసిన పోలీసులు.సోషల్ మీడియా వేదికగా కించపరిచే విధంగా పోస్టులు పెడితే కఠిన చర్యలు. సోషల్ మీడియా వేదికగా వ్యక్తిత్వ హననానికి పాల్పడే వారి మీద ఐటీ యాక్ట్ క్రింద కేసు నమోదు, రౌడీ షీట్లు పీడీ యాక్ట్ ప్రయోగం.

## సభ్యత్వాలు పోతాయనే ఇలా వచ్చి అలా వెళ్లారు: జగన్‌పై హోం మంత్రి అనిత విమర్శలు..

**విజయవాడ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాలకు ఇలా వచ్చి అలా వెళ్లిన వైకాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ జగన్‌పై హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర విమర్శలు గుప్పించారు. హాజరు కోసమే సభకు వచ్చారని తేటతెల్లమైందని వ్యాఖ్యానించారు. సభ్యత్వాలు పోతాయనే భయంతోనే వచ్చారని భావిస్తున్నట్లు తెలిపారు. వైకాంగ్రెస్‌పార్టీ నేతల తీరు అటెండెన్స్ వేయించుకుని వెళ్లినట్లుంది. సభ్యత్వాలు పోతాయనే భయంతోనే వచ్చారని భావిస్తున్నాం. హాజరు కోసమే సభకు వచ్చారని తేలిపోయింది. అవినీతి, అబద్ధాల పునాదులపై ఆ పార్టీ పుట్టింది. గతంలో చెప్పిన అవాస్త వాలనే మళ్లీ చెబుతున్నారు. సభకు వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడతారని భావించాం. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తామనడం ఎక్కడా చూడలేదు. అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారు. 11 స్థానాల్లో గెలిచి ప్రతిపక్ష హోదా అడగడం హాస్యాస్పదం. సీనియర్లు కూడా జగన్‌కు వత్తాసు పలకడం దురదృష్టకరం అని అనిత అన్నారు. బడ్జెట్ సమావేశాలను మార్చి 21 వరకు నిర్వహించాలని శాసనసభా వ్యవహారాల కమిటీ నిర్ణయించిందని మంత్రి తెలిపారు.

## పరిశ్రమల్లో బాయిలర్ల నిర్వహణ పటిష్టంగా ఉండాలి

### - తనిఖీ అధికారి జె. శ్రీనివాసరావు

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** పరిశ్రమల్లో ఏర్పాటయ్యే బాయిలర్ ల నిర్వహణా విధానాలు తీసుకోవాల్సిన భద్రతా చర్యల పై బాయిలర్ ఆపరేటర్లకు పునఃశ్చరణ తరగతులను భోదించడం జరిగిందని విజయవాడ బాయిలర్ల ఉప ముఖ్య తనిఖీ అధికారి విజయవాడ బాయిలర్ల తనిఖీ అధికారి జె. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా బాయిలర్ల శాఖ ఆధ్వర్యంలో కృష్ణా మరియు యన్.టి.ఆర్. జిల్లా పరిసర ప్రాంతాల్లో పనిచేయుచున్న బాయిలర్ అటెండెన్స్ (ఆపరేటర్లు) పునఃశ్చరణ తరగతులను గాంధీనగర్ లో గల కృష్ణా జిల్లా రైస్ అండ్ ఆయిల్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్ లో సోమవారం నిర్వహించామన్నారు. పరిశ్రమల్లో బాయిలర్ ల నిర్వహణా విధానాలు తీసుకోవాల్సిన భద్రతా చర్యల పై, బాయిలర్ల లో వాడే నీటి వినియోగం, శుద్ధి మొదలైన అంశాలపై సుదీర్ఘ అనుభవం గల పరిశ్రమ నిష్ణాతులచే బాయిలర్ లను ఆపరేట్ చేసే బాయిలర్ ఆపరేటర్లకు శిక్షణను అందించామన్నారు. ప్రతి ఏటా జరిగే ఇటువంటి తరగతులను గతంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్ గుడివాడ, హనుమాన్ జంక్షన్ మరియు కొండపల్లిలో కూడా నిర్వహిచామన్నారు. కార్యక్రమంలో విజయవాడ బాయిలర్ల ఉప ముఖ్య తనిఖీ అధికారి యం. సత్యనారాయణ తో పాటు జోసిల్ ఫ్యాక్టిరీకు చెందిన షేక్ రిషావత్ ఆలీ, రాజమండ్రి ఎ.పి. పేపరు మిల్లు టెక్నికల్ ఆఫీసర్ వి.వి.వి. సత్యనారాయణ, నవభారత్ లిమిటెడ్ కు చెందిన యస్. నందకేశవరావు, రామదాసు పేపర్ బోర్డ్స్ కు చెందిన కె.యస్. పవన్ నారాయణ, స్వతంత్ర కన్సల్టంట్ యమ్. ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అమూల్యమైన సలహాలను, సూచనలను అందించారు.



# గవర్నర్‌తో అసత్యాలు చెప్పించిన ప్రభుత్వం

### మాజీ మంత్రి ఆర్‌కె రోజా విమర్శ!

విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి: బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ప్రసంగంలో కూటమి ప్రభుత్వం పచ్చి అబద్దాలను చెప్పించిందని మాజీ మంత్రి ఆర్కె రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఈ అయిదేళ్ళలో హామీల అమలు ఎలా చేస్తారో చెప్పకుండా విజన్ 2047 గురించి గవర్నర్ ప్రసంగంలో మాట్లాడించడం అర్థరహితమని అన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎక్కడ అసెంబ్లీ సాక్షిగా ఎండగడతారోననే భయంతోనే వైయస్ఆర్సీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా నిరాకరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంకా ఆమె ఏమన్నారంటే... గవర్నర్ ప్రసంగంలో వైయస్ జగన్ గారిని తిట్టిస్తూ, చంద్రబాబును పొగిడించుకునే కార్యక్రమం చేశారు. ఎన్నికలు ముందు సూపర్ సిక్స్ తో పాటు 143 హామీలు ఇచ్చారు. నేడు గవర్నర్ ప్రసంగంలో ఏ హామీ గురించి ఎలాంటి స్పష్టత లేకపోవడం దురదృష్టకరం. బడ్జెట్ ప్రసంగం అనగానే విద్య, వైద్య, వ్యవసాయ, ఇరిగేషన్ రంగాలపై ఎలాంటి లక్ష్యాలతో, ఏ విధంగా ప్రాధాన్యత ఇస్తారోనని అందరూ ఆసక్తిగా చూస్తారు. కానీ విజన్2047 పేరుతో కాకమ్మ కబుర్లతో ప్రసంగాన్ని ముగించారు. ప్రజలు చంద్రబాబుకు ఇచ్చిందే అయిదేళ్ళ పాలనాకాలం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ అయిదేళ్ళలో ఎలా అమలు చేస్తారో చెప్పకుండా 2047 నాటికి ఏం చేస్తారో చెప్పడం అంటే, ఇప్పుడు ఏమీ చేయను అని చెప్పినట్లే. నమ్మినవారిని మోసం చేయడం చంద్రబాబుకు అలవాటుగవర్నర్ ప్రసంగంలో మద్యం రేట్లు పెంచం అని చెప్పించారు. ఇటీవలే మద్యం రేట్లను ఎలా పెంచారో పత్రికల్లో వచ్చిన కథనాలు చూస్తే తెలుస్తుంది. ప్రతి బాటిల్ పై రూ.10 లకు పైగా పెంచారు. మేం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలను పెంచం అని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. నేడు తొమ్మిదినెలల కాలంలోనే ఏకంగా రూ.15వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం ప్రజలపై మోపారు. గవర్నర్ ప్రసంగంలో మాత్రం విద్యుత్ చార్జీల భారం లేదని చెప్పించడం చంద్రబాబు అబద్దాలకు పరాకాష్ట. ఇళ్ళలోని మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామన్నారు, అన్నదాత సుఖీభవం, మహిళలకు ఉచిత బస్సు, తల్లికివందనం వంటి హామీలపై గవర్నర్ ప్రసంగంలో ఎటువంటి క్లారిటీ ఇవ్వలేదు. నిరుద్యోగులుకు భృతి ఇస్తామని, కొత్త ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వీటిని అమలు చేయకుండా ఇప్పటికే పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు, వాలంటీర్లను తొలగించారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే ఏదో చేస్తారని ఆశించిన ఉద్యోగస్తులకు ఐఆర్, డీఏ, పీఆర్సీల అమలు ప్రసక్తే లేదు. అన్ని వర్గాలను మోసం చేయడం అలవాటైన చంద్రబాబును నమ్మిన వారిని చూస్తే జాలి కలుగుతోంది. వైయస్ జగన్ మనస్సున్న నాయకుడు. ఇచ్చిన మాటను తూచా తప్పకుండా అమలు చేసే నేత అన్నారు.ప్రతిపక్ష హోదాపై వపన్ వ్యాఖ్యలు అర్థరహితమన్నారు.ప్రతిపక్ష హోదా ఇవ్వడం వల్ల సభలో ఎక్కువ సమయం కేటాయిస్తారు, ప్రజా సమస్యలపై ఎక్కువ సేపు మాట్లాడే అవకాశం ఉంటుందని వైయస్ జగన్ గారు ఈ హోదా అడుగుతున్నారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అర్థంలేకుండా మాట్లాడారు. ఎక్కడో జర్మనీ గురించి మాట్లాడుతున్నారు. ఎక్కువ సీట్లు వచ్చిన జనసేనకు ప్రతిపక్ష హోదా వస్తుందని అంటున్నారు.

పవన్ కళ్యాణ్ వెంటనే తన డిప్యూటీ సీఎం పదవికి రాజీనామా చేసి ప్రతిపక్ష నాయకుడుగా ఈ ప్రభుత్వాన్ని, సీఎం చంద్రబాబు చేసే తప్పులను నిలదీయాలని కోరుతున్నాం. ఆ పనిమాత్రం చేయలేరు. చంద్రబాబుకు కష్టం వస్తే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తారు, రోడ్డు మీద పడుకుంటారు.

ఈ రాష్ట్రంలో ఆడపిల్లలకు రక్షణ లేకపోయినా, విద్యార్థులు తమకు న్యాయం చేయాలని రోడ్ల మీదికి వచ్చినా తనకేమీ పట్టనట్లు ఆసుపత్రిలో పడుకుంటారు.



హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలుకుతున్న మంత్రులు, ఎమ్మెల్యే, కలెక్టర్

## శ్రీశైలంలో గవర్నర్

**నంద్యాల,ఫిబ్రవరి24,ప్రభాతవార్త ప్రతినిధి** ఏపి గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు శ్రీశైల మల్లన్నను దర్శించుకునేందుకు సోమవారంనాడు సుండిపెంట హెలిప్యాడ్ గ్రౌండుకు సాయంకాలం చేరుకునా న్నరు.ఏపి గవర్నర్‌కు హెలిప్యాడ్ వద్ద దేవదాయశాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి, రాష్ట్ర న్యాయ,మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్,రోడ్డు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాలశాఖ మ ంత్రి బి.సి జనార్ధన్‌రెడ్డి,శ్రీశైలం ఏమ్మేల్య్ బుడ్డారాజ శేఖర్‌రెడ్డి, నంద్యాల జిల్లా సర్వోన్నతాధికారి రాజకుమారి గణియా, కర్నూలు జల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్, జాయింటు కలేక్టర్ సి.విష్ణుచరణ్‌లు సంయుక్తంగా ఘనస్వాగతం పలికారు.అనంతరం సుండిపెంట హెలిప్యాడ్ నుండి రోడ్డు మార్గంనా శ్రీశైలంలోని భ్రమరాంబా అతిదిగృహంకు చేరుకున్నారు. అక్కడ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.

## సమస్యలపై చర్చించాలంటే నాయకుడికి హోదా అవసరం లేదు

### - మంత్రి అచ్చెన్నాయుడు

**సచివాలయం,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** ప్రతిపక్షం అసెంబ్లీకి వస్తుందనే వార్తలు విని సంతోషించినా,కేవలం హాజరు కోసం మాత్రమే వచ్చారని తెలిసి ఆవేదన చెందినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.గవర న్నర్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను స్పష్టంగా వివ రించా రని, ప్రతి ఒక్కరూ బాబా సాహెబ్ రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు.ప్రజల కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం రావడం,ప్రతిపక్ష హోదా కోసం నినాదాలు ఇవ్వడం విచిత్రమన్నారు.జగన్ పార్టీ అవినీతి,అబద్దాల నుండి పుట్టిందని,వారి మీడియా కేవలం అవాస్తవాలను ప్రచారం చేస్తుందని విమర్శించారు.ప్రతిపక్ష హోదా పాత్రుడు గారో,చంద్రబాబు గారో కాదు,ప్రజలే ఇచ్చారని గుర్తుంచుకోవాలన్నారు. అసెంబ్లీకి రాను,ప్రజల సమస్యలపై పోరాడను అనిచెప్పిన నాయకుడు చరిత్రలో లేదని తెలిపారు.జగన్ తప్పుడు ప్రచారంతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని,రాజ్యాంగ బద్ధంగా లేని అవకాశాలు ఎవరూ ఇవ్వలేరని స్పష్టంచేశారు. సీనియర్లు కూడా వారికి మద్దతుగా మాట్లాడటం విచిత్రమని త్వరలో ముఖ్యమంత్రి పదవి కోసం డిమాండ్ చేస్తారేమోనని వ్యా ఖ్యానించారు. జగన్ వ్యక్తులకు కాదు,ప్రజలు సమా ధానం చెప్పాలని పేర్కొన్నారు. జగన్ ఇంకా రాజారెడ్డి రాజ్యమే ఉందని భ్రమ పడుతున్నారని, రాష్ట్రానికి చేసిన నష్టానికి ప్రజలు వారి స్థానాన్ని గుర్తుచేశారన్నారు. కనీసం పులివెందుల ప్రజల కోసమైనా "పులివెందుల ఎమ్మెల్యే" గారు అసెంబ్లీకి రావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికలకోడ్ సమ యంలో మిర్చి రైతులను కలవకూడదని తెలియక పోవడం విచిత్రమని వ్యాఖ్యానించారు. ప్రజల కోసం సభకు రావాలని,సమయం,మైకు ఇస్తామని,జోన్ లేదా సబ్జెక్టు వరంగా చర్చలకు సిద్ధమని తెలిపారు.జగన్‌కు లండన్ మెడిసిన్ సరిగ్గా పనిచేయడం లేదని వ్యంగ్యంగా పేర్కొన్నారు. "సేవ్ డెమోక్రసీ" అని కేకలు వేసేముందు వారు దాని అర్థం తెలుసుకోవాలన్నారు.

## మున్సిపాలిటీల్లో పన్ను బకాయిల వసూలుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి

### పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** మున్సిపాలిటీల్లో పన్నుల బకాయిలు వసూలుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని రెండో బ్లాక్ లోని తన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష చేశారు.రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీలు,నగర పంచాయతీల్లో పన్నుల వసూలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆస్తి పన్నుతో పాటు ఖాళీ స్థలాల పన్ను వసూళ్లు తక్కువగా ఉండటంతో పట్టణ స్థానిక సంస్థలకు ఆదాయంలో భారీగా లోటు ఏర్పడిందని గుర్తించారు..ఈ సమస్యను అధిగమించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మార్చి నెలాఖరులోపు 100 శాతం పన్ను వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు..పన్నుల వసూలుకు సంబంధించి పలు సూచనలు చేశారు. మున్సిపల్ కమిషనర్లు ఖాళీ భూముల యాజమానుల వివరాలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల నుంచి సేకరించి బకాయిదారులకు నోటీసులు అందించాలి. ప్రతి మున్సిపాలిటీ లో పెండింగ్ పన్నుల జాబితా ప్రచురించి ప్రజలకు అవగాహన కల్పించాలి.వాట్సాప్ ద్వారా డిజిటల్ నోటీసులు పంపించి బకాయిల వివరాలు తెలియజేయాలి.ఆన్లైన్ పేమెంట్ లింక్ తో పన్నులు చెల్లించేలా ఏర్పాట్లు చేయాలి. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల కల్పనలో పన్నుల ప్రాముఖ్యత ను తెలియజేయాలి. అత్యధిక పన్ను వసూలు చేసిన మున్సిపల్ కమిషనర్ల ను నగదు పురస్కారాలు,ఇతర ప్రోత్సాహకాలు ఇచ్చి గౌరవించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

## శివదీక్షకు పెరుగుతున్న ఆదరణ వేలాది మంది మాల ధారణ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి ప్రాంతంలోని రాజకీయ ద్వితీయశ్రేణి నాయకుల్లో భక్తి భావం అలవాటు చేయటానికి పాలకులు విన్నూత్న ప్రయోగం చేస్తున్నారు.శైవ క్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేలాది మందిచే 'శివమాల'ను ధరింపజేసారు.భక్తి భావాన్ని ఉట్టిపడేటట్లు చేసారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో గత రెండు సంవత్సరాలుగా 'శివమాల దీక్షకు' ఆదరణ పెరుగుతుంది.ఈ నేపధ్యంలో యువకులు మాల ధరించాలని పిలుపు నిచ్చారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను దర్శించుకొని మాలను ధరించారు. ఐదు రోజుల పాటు భక్తిభావంతో స్వామి అమ్మవార్ల తీరునాళ్ళుకు వచ్చే భక్తులను ఆదరించాలని సేవలందించాలని యువకులు భావిస్తున్నారు. ధార్మికత మనిషిలో శాంతిని నింపుతుందని సహానాన్ని ప్రసాదిస్తుందని ,మానసిక ప్రశాంతను కల్గిస్తుందని భావి స్తున్నారు. ప్రతి రోజూ ఉదయాన్నే చన్నిటి స్నానమాచరించి మన ఇష్టదైవమైన శివయ్యను దర్శించి ప్రార్థిస్తే మన కొర్కెలను తీర్చుతారని యువత నమ్మి మాల ధరిస్తున్నారు.

దీక్షలో స్వామి అమ్మవార్లను దర్శించుకుంటూ నియమ నిబంధనలను క్రమశిక్షణతో ఆచరిస్తున్నారు.దీక్ష విరమణకు కొందరు శ్రీశైలం, మరి కొందరు తమిళనాడులోని అరుణాచలంకు వెళ్ళటానికి సిద్ద మౌతున్నారు. దక్షిణ కైలాసంగా, పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహ స్తీశ్వరాలయం ఈ దివ్యక్షేత్రంలో రెండేళ్ళుగా శివమాల ధరిస్తున్న భక్తుల సంఖ్య పెరుగు తుంది.

## బడ్జెట్ సమావేశాల్లో కార్యదర్శులు అసెంబ్లీలో అందుబాటులో ఉండాలి: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



**విజయవాడ, ఫిబ్రవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** బడ్జెట్ సమావేశాలు జరుగుచున్న సమయంలో అసెంబ్లీలో సంబందిత శాఖల కార్యదర్శులు తప్పని సరిగా అందుబాటులో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు జరుగుచున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పలు ఆదేశాలు జారీ చేశారని వాటిని కార్యదర్శులు అందురూ తప్పని సరిగా పాటించాలన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయం సి.ఎస్. సమావేశ మందిరం నుండి అన్ని శాఖల కార్యదర్శులు, ప్రిన్సిపల్ కార్యదర్శులు, స్పెషల్ సి.ఎల్.లతో ఆయన వర్చ్యువల్ సమావేశం నిర్వహించి బడ్జెట్ సమావేశాల నిర్వహణకు సంబందించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాల నిర్వహణకు సంబందించి సమగ్ర సమాచారాన్ని ముందుగానే మంత్రులకు అందజేయాలన్నారు. అంశాల వారీగా గత ప్రభుత్వంలో తీసుకున్న చర్యలు మరియు ప్రస్తుత ప్రభుత్వ హాయాంలో తీసుకుంటున్న చర్యలను స్పష్టంగా తెలిపే సమగ్ర సమాచారాన్ని మంత్రులకు ముందుగానే అందజేయాలని సూచించారు. ఇందుకు సంబందించి శాఖల వారీగా ఉన్న నోడల్ అధికారులను ముందుగానే అప్రమత్త పర్చాలన్నారు. సమావేశాలు నిర్వహించే సమయంలోనే స్టార్డు మరియు అన్ స్టార్డు ప్రశ్నలకు అన్నింటికీ సవివరమైన సమాదానాలు మంత్రులు ఇచ్చే విధంగా వారి తగిని సమాచారాన్ని ఆయా శాఖల కార్యదర్శులు ముందు రోజే అందజేయాలన్నారు. సమావేశాల సమయంలో ఆర్జిత శెలవులు, విదేశీ పర్యటన శెలవులు ఎవ్వరికీ మంజూరు చేయవద్దని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.అన్ని శాఖల కార్యదర్శులు, ప్రిన్సిపల్ కార్యదర్శులు, స్పెషల్ సి.ఎస్.లు ఈ సమావేశంలో వర్చ్యువల్ గా పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## గజవాహనంపై సోమస్కంధుడు



**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుమల తిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వర స్వామికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో సోమవారం రాత్రి గజవాహనంపై భక్తులకు అభయ మిచ్చాడు. ఆద్యంత రహితుడైన శివదేవుడు ఐశ్వర్యసూచికమైన గజ వాహానాన్ని అధిష్టించినపుడు దర్శనం చేసుకోవడం భక్తులకు పుణ్యం. ఆలయ మాఢ పురవీధుల్లో భక్తుల భజనలు, కోలాటలు ముందు వాహనసేవ జరిగింది. కాగా సోమవారం ఉదయం బ్రహ్మోత్సవాల్లో సోమస్కంధమూర్తిగా కామాక్షి అమ్మవారితో కలసి వ్యాఘ్రవాహనంపై ఊరేగారు. ఉదయం నిత్యకైంకార్యలు పూర్తిచేసుకున్న తరూవాత స్వామివారు ఆలయ పురవీధుల్లో ఊరేగడంతో భక్తులు కర్పూర హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వాహనసేవలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ఎస్వీప్రాణదానం ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న ట్రస్ట్‌లకు దాతలు విరాళాలందిస్తున్నారు. సోమవారం హైదరాబాద్‌కు చెందిన దాత శ్రీనివాసులురెడ్డి ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు 10లక్షల రూపాయలు విరాలం అందించాడు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరిని కలసి ఈ విరాళాల డిడిని అందేశారు. ఇప్పటికే దాత శ్రీనివాసులురెడ్డి 30లక్షల రూపాయలను విరాళంగా అందజేసినట్లు టిటిడి తెలిపింది.

## తిరుమలలో క్షేత్రపాలకుడికి రేపు అభిషేకం



**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలో క్షేత్రపాలకుడు రుద్రునికి బుధ వారం ఉదయం మహాశివరాత్రిపర్వదినం సందర్భంగా విశేష అభిషేకాలు జరుగుతాయి. 26వతేదీ బుధవారం మహాశివరాత్రికి ప్రతి ఏటా వేడుకగా గోగర్భం సమీపంలో వెలసిన రుద్రునికి అభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తొలుత శ్రీవారి ఆలయం నుండి ఆలయ మర్యాదలతో అర్చకులు, అధికారులు క్షేత్రపాలక శిల వద్దకు చేరుకుంటారు.అక్కడ మధ్యాహ్నం 3గంటలకు సుగంధద్రవ్యాలతో క్షేత్రపాలకునికి అభిషేకం చేసి ప్రసాదం సమర్పిస్తారు. భక్తులకు వితరణ చేస్తారు.

## కాలినడకన తిరుమలకు కొణిదెల నిహారిక



**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటుడు,నిర్మాత కొణిదెల నాగబాబు కుమార్తె కొణిదలనిహారిక సోమవారం సాయంత్రం కాలినడకన తిరుమలకు చేరుకున్నారు. సామాన్యభక్తులతో కలసి ఆమె అలిపిరి కాలినడక మార్గంలో భక్తితో నడచివచ్చారు.

ఆమెతో పలువురు భక్తులు ఆసక్తిగా ఫోటోలు తీసుకోవడం విశేషం. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకోనున్నారు. జొన్నలగడ్డ చైతన్యతతో విడాకులు తీసుకున్న తరువాత తిరుమలకు ఆమె రావడం తొలిసారి.

## శ్రీవారి అనుగ్రహంతో శుభాలు కలగాలి: ప్రముఖులు



**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంక టేశ్వక స్వామి అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. కర్నాటక హైకోర్టు జడ్జి జస్టీస్ లలిత కన్నేగంటి , తెలంగాణా శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు నేతి విద్యాసాగర్, ఎంఎల్‌సి భూమిరెడ్డి రాంగోపాల్ విఐపి బ్రేక్‌లో సోమవారం ఉదయం శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## మార్చి 9నుండి తిరుమలేశుని తెప్పోత్సవాలు



**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక సాలకట్ల తెప్పోత్సవాలు మార్చి 9నుండి 13వతేదీ వరకు ఐదురోజులపాటు జరగనున్నాయి. ఈ తెప్పోత్సవాలు ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఆలయ పుష్కరిణిలో వేడుకగా నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 9వతేదీ ఆదివారం సాయంత్రం సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తిగా తెప్పలపై పుష్కరిణిలో మూడుచుట్లు తిరిగి భక్తులకు అభయమిస్తారు. రెండవరోజు మార్చి 10వతేదీ సోమవారం సాయంత్రం రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి తెప్పపై మూడు ప్రదక్షణలు విహరిస్తారు. మూడవరోజు 11వతేదీ నుండి 13వరకు స్వామివారు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి పుష్కరిణిలో భక్తులకు అనుగ్రహిస్తారు. చివరిరోజు 13వతేదీ ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరిస్తారు. ఈ సందర్భంగా మార్చి 9,10తేదీల్లో రెండురోజులు సహస్ర దీపాలంకారసేవ, 11,12,13తేదీల్లో ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి.

## నెల్లూరులో గంజాయి స్మగ్లర్ అరెస్టు



**నెల్లూరు క్రైమ్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తిని ప్రభుత్వ రైల్వే పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. సోమవారం నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా చింతపల్లి గ్రామానికి చెందిన పూజారి సన్యాసిరావు అనే యువకుడ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు, అతని వద్ద నుండి 10 కేజీల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.

నిందితుడిని అరెస్టు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా ఆయన రిమాండ్‌కు ఆదేశించారు.

వార్త


మన భవిష్యత్తు మనం పుట్టిన ఘడియలు బట్టిగాని, మరింకా దేనిమీదనో గాని ఆధారపడి లేదు. అది కేవలం మన స్వశక్తిపై ఆధారపడి ఉంది.

-రాఛెల్

# పౌష్టికాహారలేమిలో భారతావని

స్వా తంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికే దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో, రకరకాల సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవైశాతంపైగా భారతావనిలోనే ఉన్నారని ఐక్యరాజ్యసమితి నివేదికలో ఏనాటి నుంచో ఘోషిస్తున్నాయి. ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో దాదాపు నలభైశాతం మంది పిల్లలు తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో ఆరేడు శాతం మంది పిల్లలు పుట్టిన ఐదేళ్లలోపే మరణిస్తున్నారని మరెన్నో నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ భూమ్మీద పుట్టినవారు ఎవరికైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైనా సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే బాధ్యత వహించాల్సిన పాలక పెద్దలు తల్లీబిడ్డకు పౌష్టికాహారం అందివ్వలేకపోవడం కూడా పాలకుల బాధ్యతారాహిత్యం కిందకే వస్తున్నది. దేశంలో కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోతేపోయారు. ఉన్న పథకాలను ఏమేరకు అమలు చేస్తున్నారు? అర్హులైనవారిలో ఎంత మందికి అందిస్తున్నారు? అధ్యయనం చేయడమే కాదు పటిష్టమైన పర్యవేక్షణ కూడా అవసరం. పర్యవేక్షణా లోపం కారణంగా పేదలకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారిపడుతున్న విషయం ఎన్నోసార్లు వెలుగు చూసినా నిర్దిష్ట చర్యలు లేకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా పౌష్టికాహార లోపం పెరిగిపోతుందనే చెప్పొచ్చు. ఇటీవల ప్రపంచ ఆహార నివేదిక వెల్లడించిన వివరాల ప్రకారం పౌష్టికాహార లోపంతో బాధపడేవారి సంఖ్య దాదాపు ఎనభైకోట్లకుపైగా చేరుకున్నట్లు చెప్తున్నారు. 2014తో పోలిస్తే 30 శాతం అధికం. భారత్‌లో పౌష్టికాహారం ప్రధానంగా సూక్ష్మపోషకార సమస్య అధికంగా ఉంది. 2019-20 మధ్యకాలంలో భారత్‌లో పదహారు శాతం, పాకిస్థాన్‌లో పదిహేడు శాతం ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఇక ప్రపంచ వ్యాప్తంగా పోషకాహార లోపంతో బాధపడుతున్నవారిలో మూడోవంతు భారత్‌లోనే ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే వెల్లడిస్తున్నది. దేశంలో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. 1975లోనే ఆరేళ్లలోపు పిల్లలు, తల్లులకు పౌష్టికాహారం అందించేందుకు ఆనాటి కేంద్రప్రభుత్వం సమీకృత శిశుఅభివృద్ధి పథకాన్ని (ఐసిడిఎస్) ప్రవేశపెట్టింది. ప్రధాని మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం, తదితర కార్యక్రమాలు ఎన్నో జరుగుతున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు పిల్లలకు కోడిగుడ్లు కూడా అందిస్తున్నారు. అయినా భారత్‌లో ఈలోపం ఎందరినో పట్టిపీడిస్తున్నది. 2022 ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 121 దేశాల్లో 107వ స్థానంలో ఉంది. పౌష్టికాహార లోపం కారణంగా ఆరోగ్యపరంగా ప్రధానంగా మహిళల్లోనూ, చిన్నారుల్లోనూ అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. జార్ఖండ్, మహారాష్ట్ర, అసోం, గుజరాత్, తదితర రాష్ట్రాల్లో పౌష్టికాహార లోపాలు అధికంగా ఉన్నాయి. పదిహేనేళ్ల బాలికల నుండి యాభైయేళ్లలోపు మహిళల్లో దాదాపు యాభైఏడు శాతం వరకు రక్తహీనతతో బాధపడుతున్నారు. ఎనభైశాతానికి పైగా సూక్ష్మపోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకాలు కలిగిన బియ్యాన్ని అందించే కార్యక్రమం కొనసాగుతున్నది. దేశవ్యాప్తంగా ఎనిమిది కోట్ల ముప్పైఐదు లక్షల మందికి అన్నార్తులకు ఉచితంగా తిండి గింజలు అందించే పంపిణీ కార్యక్రమం మరో ఐదేళ్లపాటు కేంద్రప్రభుత్వం పొడిగించింది. దీనికితోడు ఆయా రాష్ట్రాలు కొన్ని ప్రత్యేక పథకాలు కూడా చేపడుతున్నాయి. 2030 నాటికి తీవ్రమైన పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు మూడువేలమూడువందల కోట్ల రూపాయల వ్యయంతో ప్రత్యేక పథకాన్ని తెచ్చి ఒడిశా ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఇంకా కొలిక్కిరాలేదు. పథకాలు, ఉద్దేశ్యాలన్నీ సక్రమంగానే ఉన్నా సంతృప్తి కలిగించే విధంగా కన్పిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి చాలావరకు కాగితాలకే పరిమితమవుతున్నాయి. దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. వాస్తవంగా చూసినా గత రెండు దశాబ్దాలుగా ఆహార ధాన్యాల ఉత్పత్తిలో కొరత లేదు. రికార్డుస్థాయిలో దిగుబడులు వస్తున్నాయి. ఆహారోత్పత్తులు భారీగా పెరుగుతున్నా అందరికి రెండు పూటల ఆకలి తీర్చేందుకు తిండిగింజలు అందించలేకపోతున్నారు. మరొకపక్క పాఠశాలల్లో పారిశుధ్య సౌకర్యాలులేకపోవడం వల్ల అంటువ్యాధుల కేంద్రాలుగా మారుతున్నాయి. మరుగుదొడ్లు లేకపోవడం, కనీస పరిశుభ్రత పాటించకపోవడంతో సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఇక సమగ్ర శిశు అభివృద్ధి పథకం కింద మాతాశిశు సంరక్షణ కోసం పౌష్టికాహారం అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని 'కాగ్' ఏనాటి నుంచో హెచ్చరిస్తున్నది. ఆ నివేదికను పట్టించుకునేవారే లేరు. ఇది పాలకులకు తెలియందికాదు. కొత్త పథకాల గురించి ఆలోచించకపోయినా కనీసం ఉన్న పథకాలను పటిష్టంగా అర్హులైన అందరికి అందించేలా పర్యవేక్షణ పెంచితే కొంతమేరకైనా లక్ష్యాన్ని చేరుకోగలుగుతాం.

మీకు వీలైనంత వరకూ ఎప్పుడూ చిరునవ్వులు చిందిస్తూ ఉండండి. అది కారు చౌక అయిన ఔషధం.




బైరన్

మనుషులందరూ వృద్ధులుగా మారతారు. కానీ మంచివారుగా మారటం అరుదు.



స్వీడన్ బర్గ్

## ప్రజావాక్కు



### అమలు కాని హామీలెందుకు?

ఎలక్షన్లలో అలవికాని డబ్బుతో కూడిన హామీ లివ్వడం, ఓట్లు సంపాదించుకుని పదవిలోకి రావడం, ఆ తరువాత డబ్బులేదనే వంకతో ఇచ్చినహామీలను తుంగలోకి తొక్కడం రెండు తెలుగు రాష్ట్రాలలో జరుగుతున్న వాస్తవ పరిస్థితి. ఉదహరణకు తెలంగాణాను పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తమ మానిఫెస్టోలో చేయూత పథకం కింద ఫించన్‌ను నాలుగు వేలు, ఆరు వేలు పదవిలోకి వచ్చిన వందరోజులలో పెంచుతామని హామీ ఇచ్చారు. సంవత్సరం దాటింది. ఈవిషయం గురించి కొంత కాలం గొంతెత్తి అరచిన బి.ఆర్.ఎస్. కూడా ఈ ప్రస్తావన తేవడం లేదు. అలాగే స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణన్ని కల్పించడం కష్టమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేతులెత్తేసింది. ఈ హామీలను అమలు పరచలేమని పత్రికాముఖంగా చెప్పండి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ఆరోపణల నిగ్గు తేల్చాలి!

ఎపి ఫైబర్‌నెట్ ఛైర్మన్ కొద్ది రోజులక్రితం సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దినేష్‌కుమార్ ఐఎఎస్ రాజద్రోహానికి పాల్పడినట్లు, ఆయన వలన సంస్థకు వందల కోట్ల రూపాయలు నష్టం జరుగుతున్నదని మీడియా ముందుకు వచ్చి బహిరంగ ఆరోపణలు చేశారు. ఇదే విషయం ఆయన ముఖ్యమంత్రి గారికి నివేదిస్తే తనకు ఇంటెలిజెన్స్ ద్వారా పూర్తి సమాచారం ఉందని చెప్పినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి. అలాగే గతప్రభుత్వం హయాంలో ఈ సంస్థలో పలురకాలుగా దోపిడీ జరిగినట్లుపత్రికల్లో పుంఖాను పుంఖాలుగాకథనాలువచ్చాయి. ఈవిషయంలో ముఖ్యమంత్రి ఆలస్యం చేయకుండా వెంటనే విచారణ జరిపించాలి.

- గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన గొర్రెలపంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉంది. ఇది ప్రాథమిక రంగం వృద్ధిరేటును మరింత ఇనుమడిస్తూ అదనపు ఆదాయం పొందే వేసులుబాటును కలిగిస్తుంది. అంతమాత్రమేకాదు ఉపాధి హామీ ద్వారా గొర్రెలు మేకల షెడ్ల నిర్మాణం చేపట్టడం ద్వారావాటికి శాశ్వత గూడు చేకూర్చినట్టు అవుతుంది. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతంచేసే పనికి ఎందుకునిధులు విధిలించరో అర్థం కావడం లేదు.

-భారత అవినాష్, జనగామ

### పేదలకు అందని వైద్యం

మధ్యతరగతి ప్రజలు కార్పొరేట్ వైద్యంలో తొలి తనిఖీ, పరీక్షలు, బెడ్‌చార్జీలు కుటుంబ భారంతో తట్టుకోలేకున్నారు. దీనికి తోడు ఈమధ్య మందుల ధరలు విపరీతంగా పెరిగినవి. జనరిక్‌లో అన్ని ఉండవు. ఈ పరిస్థితుల్లో కొందరు ప్రత్యామ్నాయ మార్గాలు చూస్తున్నారు. కొన్ని వ్యాధులకు ఆయుర్వేదం కుదరదు. ఆరోగ్యశ్రీ కి దాని విధానాలు సరిపడాలి. గ్రామం నుండి వైద్యశాలలు దూరంగా ఉంటాయి. ఈ లోగా అవగాహన లేక కొన్ని వ్యాధులు ముదిరి ఒక్కసారి సీరియస్ అవుతోంది. ప్రభుత్వ వైద్య శాఖల సేవలు, మందుల సరఫరా, సిబ్బంది అందుబాటు బాగా పెరగాలి. వార్డులో గదులు, నీటి సరఫరా, వాతావరణం చక్కగా ఉంటే రోగులకు తక్కువ కాలంలో స్వస్థత , నమ్మకం పెరుగుతుంది. ఈ దిశలో ప్రభుత్వం ప్రజా వైద్యానికి వనరులు పెంచితే సమాజంలో వారు బయటి ప్రైవేటు పనులు చేయుటకు సిద్ధం కాగలరు. ఆరోగ్యమే మహాభాగ్యం

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### శబ్దకాలుష్యాన్ని నియంత్రించాలి

గ్రామాల్లో మైకులు, డిజెలు అధిక శబ్దంతో వినియోగించడం వలన శబ్దకాలుష్యం పెరిగిపోతోంది. శబ్దకాలుష్యానికి వ్యతిరేకంగా ఎన్నికల్లో 9సార్లు నోటావేయడం జరిగింది. పోలీసు శాఖ స్పందించి శబ్దకాలుష్యచట్టం 2000, లౌడ్‌స్పీకర్ లైసెన్స్ యాక్ట్ 2005నికఠినంగా అమలు చేయాలి. రాత్రి 10 గంటల నుండి ఉదయం 6గంటల వరకు లౌడ్‌స్పీకర్లు వినియోగించడాన్ని నిషేధించాలి. మైకుసౌండు 75డెసిబెల్స్ దాటకుండా చూడాలి. పోలీసు శాఖ అనుమతి తర్వాతే లౌడ్‌స్పీకర్లు వినియోగించాలి.

-పుట్లూరి రాంనర్సింహా రెడ్డి, నల్లగొండ జిల్లా

### పిల్లలను ఒత్తిడికి గురి చేయవద్దు

ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్న వేళ పిల్లలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ర్యాంకుల పేరిట ఒత్తిడికి గురిచెయ్యరాదు. పిల్లలు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా చూడాలి. అక్కడక్కడ పిల్లలు ఒత్తిడికిలోను అవుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పరీక్షల సమయంలో పిల్లలను గమనించవలసిన బాధ్యత ఉపాధ్యాయుల, తల్లితండ్రులపైనే ఉంది. ప్రైవేటు స్కూల్, కాలేజీ యాజమాన్యాలపై పెండింగ్ ఫీజులవిషయంలో వేధించకుండా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఢిల్లీ అభివృద్ధి పరుగులు పెడుతుందా!

రాజకీయాలలో గెలుపు ఓటములు సహజం. కేజ్రీవాల్‌కి ఢిల్లీలో ఎదురైన మొదటి ఓటమి గుణపాఠంగా తీసుకొని వ్యూహాత్మకంగా రాజకీయ ఎత్తుగడలు వేయకపోతే బిజెపి లాంటి బలమైనపార్టీని ఎదుర్కోవటం కష్టమ వుతుంది. ఢిల్లీలో ఎదురైన ఓటమి నుండి కాంగ్రెస్, ఆప్‌లు తమ రాజకీయ వ్యవహారాలను మార్చుకోకపోతే భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఎదురుదెబ్బలు తగలక మానవు. ఢిల్లీలో ఆప్ ఓటమి తర్వాత కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఢిల్లీ ఎన్నికలలో సాధించిన విజయ స్ఫూర్తితో బిజెపి బీహార్, బెంగాల్, తెలంగాణ, తమిళనాడు, కేరళ వైపు అడుగులు వేస్తుంది. అక్కడ కూడా బిజెపి విజయం సాధిస్తే మరొక దశాబ్దం పాటు భారతదేశ రాజకీయాలలో బిజెపికి ఎదురు ఉండకపోవచ్చు అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



డాక్టర్ తిరుణహరి శేషు

ఇరవైఏడు సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో మరొకమారు బిజెపి విజయం సాధించి అధికారాన్ని చేపట్టింది. ఢిల్లీకి రాష్ట్ర హోదా ప్రకటన తరువాత 1993లో జరిగిన తొలి శాసనసభ ఎన్నికలలో మాత్రమే విజయం సాధించిన బిజెపికి ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో గెలుపుఅందని ద్రాక్షగానే మారింది. వరుసగా మూడు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ మరొక మూడు పర్యాయాలు ఆమ్ ఆద్మీ పార్టీలు ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో విజయం సాధిస్తే, 8వసారి జరిగిన శాసనసభ ఎన్నికలలో మాత్రం అధికార ఆప్‌ని ఓడించి 48 శాసనసభ స్థానాలలో విజయం సాధించి ఢిల్లీలో బిజెపి అధికారాన్ని హస్తగతం చేసుకుంది. సుదీర్ఘ విరామం తర్వాత ఢిల్లీలో అధికారాన్ని కైవసం చేసుకున్న బిజెపి ఢిల్లీకి ముఖ్యమంత్రిగా రేఖా గుప్తాని వ్యూహాత్మకంగా ఎంపిక చేసిందనే చెప్పాలి. న్యూఢిల్లీ శాసనసభ నియోజకవర్గంలో ఆప్ జాతీయ కన్వీనర్ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ని ఓడించి జైంట్ కిల్లర్‌గా పేరు తెచ్చుకున్న ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహెబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేష్ వర్మని ముఖ్యమంత్రిగా ఎంపిక చేస్తారనే ఊహాగానాల నడుమ కేజ్రివాల్ బనియా సామాజిక వర్గానికే చెందిన రేఖా గుప్తాని బిజెపి అధిష్టానం ముఖ్యమంత్రిగా ఎంపికచేసింది. సుష్మాస్వరాజ్, షీలా దీక్షిత్, అతిశీల తరువాత ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహిస్తున్న నాలుగవ మహిళ రేఖ గుప్తా తనతో పాటు ముఖ్యమంత్రి పదవి కోసం పోటీపడిన పర్వేష్ వర్మని ఉపముఖ్యమంత్రిగా మరొక పోటీదారు విజేందర్ గుప్తాను స్పీకర్‌గా బిజెపి అధిష్టానం ఎంపిక చేసింది. గత కొంతకాలంగా ముఖ్యమంత్రుల ఎంపికలో బిజెపి అధిష్టానం వ్యూహాత్మకంగానే వ్యవహరిస్తుంది. మొదటిసారి ఎమ్మెల్యేలుగా గెలిచిన రాజస్థాన్ ముఖ్యమంత్రి భజనలాల్ శర్మ ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఎంపికను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, చత్తీస్‌ఘఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఒరిస్సా ముఖ్యమంత్రి మోహన్‌చరణ్, మాజీ ఎంపికలను భవిష్యత్తు రాజకీయ అవసరాల మేరకే వారిని ముఖ్యమంత్రిలుగా భారతీయ జనతాపార్టీ ఎంపిక చేసిందనే చెప్పాలి. ముఖ్యమంత్రుల ఎంపికలో బిజెపికి కాంగ్రెస్‌కి చాలా తేడానే కనిపిస్తుంది. గుజరాత్ ఎన్నికలకు ముందు విజయ్ రూపానిని మార్చి భూపేంద్ర భాయ్‌పటేల్‌ని ఎంపిక చేసి బిజెపి గుజరాత్‌లో విజయం సాధిస్తే రాజస్థాన్ శాసనసభ ఎన్నికలకు ముందు అశోక్ గెహ్లాట్‌ని మార్చకుండా కాంగ్రెస్ ఆ రాష్ట్రఎన్నికలలో ఓడిపోయింది. ముఖ్యమంత్రిల ఎంపికలో బిజెపి అసాధారణ స్థాయిలో నిర్ణయాలు తీసుకుంటుంది. గోవా ముఖ్యమంత్రి ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి ఆ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ఓడిపోయినా మళ్లీ వారినే ముఖ్యమంత్రులుగా బిజెపి అధిష్టానం ఎంపిక చేసిందనే విషయాన్ని గమనించాలి. ఢిల్లీ శాసనసభ ఎన్నికల సందర్భంగా బిజెపి, కాంగ్రెస్, ఆప్‌లు పోటీపడి హామీలు ఇచ్చాయి. బిజెపి ఒక అడుగుముందుకేసి ఉచితాలకు వ్యతిరేకమని చెప్పే పార్టీ కూడా ఓటర్లను ఆకర్షించడానికి గెలుపు కోసం ఆమ్ ఆద్మీపార్టీతో పోటీపడుతూ అనేక హామీలను ఇవ్వడం జరిగింది. బిజెపి ఇచ్చిన హామీలతో ఆప్‌కి ప్రధాన ఓటు బ్యాంకు అయిన మురికివాడలలోని ప్రజలు మధ్య




తరగతి ప్రజలు మహిళలు బిజెపి వైపుకి మొగ్గటం వలనే గత రెండు ఎన్నికలలో సింగిల్ డిజిట్‌కి పరిమితమైన బిజెపి ఏకంగా ఈ పర్యాయం అధికారాన్ని కైవసం చేసుకుంది. బిజెపి ఇచ్చిన ప్రధాన హామీలలో మార్చి 8మహిళా దినోత్సవం నుండి మహిళలకి నెలకి 2500ఇచ్చే పథకాన్ని ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రకటించారు. అలాగే ఆయుష్మాన్ భవ కూడా ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రేఖాగుప్తా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినరోజే యమునా హారతి ఇచ్చి యమునా ప్రక్షాళన చేపడుతున్నామని ప్రకటించారు. సంకల్పపత్రలో ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత కొత్తగా కొలువు తీరిన ప్రభుత్వంపై ఉంది. డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఢిల్లీ రూపురేఖలను మారుస్తామని ఢిల్లీ ప్రజలకు కల్పించిన ఆశలను భారతీయ జనతా పార్టీ నెరవేర్చాలి. ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ నిర్ణయాలకి లెఫ్ట్‌నెంట్ గవర్నర్‌తో అడ్డుకునే ప్రయత్నం బిజెపి చేసిందని అనేక సందర్భాలలో ఆరోపణలు వచ్చాయి. ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత్వానికి అంతిమ నిర్ణయ అధికారం ఉంటుందని సుప్రీంకోర్టు చెప్పినా కేంద్రం లెఫ్టినెంట్ గవర్నర్ నిర్ణయాలే చెల్లుబాటు అయ్యేవిధంగా కేంద్రం ఆర్డినెన్స్ కూడా తీసుకొచ్చి నాటి ఢిల్లీ ప్రభుత్వాన్ని బిజెపి అడ్డుకునే ప్రయత్నం చేసిందనే ఆరోపణలు కూడా వచ్చాయి. కానీ ఇప్పుడు కేంద్రంలో రాష్ట్రంలో ఒకే పార్టీ అధికారంలో ఉండటం వలన ఢిల్లీ అభివృద్ధి పరుగులు పెడుతుందనే ఆశలు కల్పించారు. కాబట్టి ఆ ఆశలను నెరవేర్చాల్సిన బాధ్యత బిజెపిపైనేఉంది. తమకు నచ్చని ప్రభుత్వాలు తమ కూటమితో లేని ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాలలో ఉంటే ఆరాష్ట్రాల అభివృద్ధి సంక్షేమంలో సహకరించకపోవటం సమైక్య స్ఫూర్తికి విరుద్ధమనే విమర్శలు వస్తున్నాయి. విపక్షాలు అధికారంలో ఉన్నబెంగాల్ కేరళ, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు ప్రభుత్వాలు కేంద్రంపై ఇవే ఆరోపణలు చేస్తున్నాయి. ఇలాంటి ఆరోపణలు రావటం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ఆమ్ ఆద్మీ పార్టీ 2013లో అధికారంలోకి వచ్చి ఒక దశాబ్దానికి పైగా ఢిల్లీలో అధికారంలోఉంది. ఢిల్లీ కేంద్రంగానే ఆప్ అనతి కాలంలోనే ఇతర రాష్ట్రాలకు విస్తరించి పంజాబ్‌లో అధికారంలోకి రావటమే కాదు జాతీయ పార్టీ స్థాయికి కూడా ఆమ్ ఆద్మీ పార్టీ ఎదిగింది. ఢిల్లీలో ఆప్‌గెలిచినప్పుడు మిగతా పార్టీలు దారుణ ఓటమి చెందాయి. కానీ ప్రస్తుతం జరిగిన ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో ఆమ్‌ఆద్మీపార్టీ 22 శాసనసభ స్థానాలలో విజయం సాధించి బలమైన ప్రతిపక్షంగా ప్రజల తరఫున పోరాడే బాధ్యతను ప్రజలు ఆప్‌కి కట్టబెట్టారు. కాబట్టి ఆప్ ఢిల్లీలో ఒక నిర్మాణాత్మక ప్రతిపక్షపాత్రను పోషించాలి. ఢిల్లీ శాసనసభ ఎన్నికల సందర్భంగా గత ప్రభుత్వ సంక్షేమపథకాలను కొనసాగిస్తామని హామీని భారతీయ జనతా పార్టీ ఇచ్చింది. కాబట్టి పాత పథకాలను కొనసాగించే విధంగా కొత్త పథకాలను అమలు చేసేవిధంగా ఆప్ ప్రధాన ప్రతిపక్షంగా ఢిల్లీ ప్రభుత్వంపై ఒత్తిడితేవాలి. ఆమ్ ఆద్మీ పార్టీకి ఇది ఒక మంచి అవకాశం. పార్టీ పెట్టగానే అధికారంలోకి వచ్చి అధికారం అనుభవించిన పార్టీ ఇప్పుడు ప్రతిపక్ష పార్టీగా అధికారం లేకుండా ప్రజలపక్షాన పోరాడి మరింత రాజకీయ పరిణితిని పరిపక్వతను పొంది భవిష్యత్తులో బలమైన పార్టీగా ఎదగాలి. రాజకీయాలలో గెలుపు ఓటములు సహజం. కేజ్రీవాల్‌కి ఢిల్లీలో ఎదురైన మొదటి ఓటమి గుణపాఠంగా తీసుకొని వ్యూహాత్మకంగా రాజకీయఎత్తుగడలు వేయకపోతే బిజెపి లాంటి బలమైనపార్టీని ఎదుర్కోవటం కష్టమవుతుంది. ఢిల్లీలో ఎదురైన ఓటమి నుండి కాంగ్రెస్ ఆప్‌లు తమ రాజకీయ వ్యవహారాలను మార్చుకోకపోతే భవిష్యత్తులో రాజకీయంగా మరిన్నిఎదురుదెబ్బలు తగలకమానవు. ఢిల్లీలో ఆప్ ఓటమి తర్వాత కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఢిల్లీ ఎన్నికలలో సాధించిన విజయ స్ఫూర్తితో బిజెపి బీహార్, బెంగాల్, తెలంగాణ, తమిళనాడు, కేరళ వైపు అడుగులు వేస్తుంది. అక్కడ కూడా బిజెపి విజయం సాధిస్తే మరొక దశాబ్దం పాటు భారతదేశ రాజకీయాలలో బిజెపికి ఎదురు ఉండకపోవచ్చు అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ●

# విద్యుత్ చార్జీలు పెంచకపోవటమే కాదు, తగ్గించాలి

తిరుమలశెట్టి సాంబశివరావు

మొన్న ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం మన రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను పెంచబోవటం లేదని ప్రకటించారు. కానీ ఆ ప్రతిపాదన ఒక్కటే సరిపోదు. గతంలో వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు పేరున అడ్డగోలుగా బస్సు, విద్యుత్ ఛార్జీల వంటివి భారీగా పెంచి సామాన్యుల నడ్డి విరిచిందని అన్ని విపక్షాలతోపాటు అప్పటి ప్రధాన ప్రతిపక్షమైన తెలుగు దేశం కూడా తీవ్రంగా ఆందోళన చేసింది. అంతకు ముందు నెలకు 200 యూనిట్లలోపు సాధారణ గృహ వినియోగదారులకు యూనిట్ ఒక్కటికి రెండు మూడు రూపాయల చొప్పున నెలకు నాలుగైదు వందల రూపాయల బిల్లులు వస్తే వైసీపీ ప్రభుత్వ హయాంలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడకానికి ట్రూఅప్ చార్జీలు, రకరకాల సెస్సుల పేర్లతో విద్యుత్ సంస్థలు నెలనెలా వేయి రూపాయల పైగా బిల్లుల రూపంలో సామాన్య గృహ వినియోగదారుల నుండి వసూలు చేశాయి. ఇప్పటికీ ఆ అధిక చార్జీలు వసూలు చేస్తున్నాయి. మరోవైపు నెలకు కనీస విద్యుత్ వాడకం 200 యూనిట్లుగా వుంటుందని ప్రభుత్వం వారు నిర్ణయించి యస్సీలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. కానీ ఇతర వర్గాల సామాన్యులు వాడుకునే అదే 200 యూనిట్ల లోపు కనీస వాడకపు బిల్లులు మాత్రం వేయి రూపాయలకు తగ్గకుండా సామాన్యులకు తడిసి మోపెడు అవుతున్నాయి. నేడు విద్యుత్ కూడా అందరికీ నిత్యావసరమైంది.



అదేమి విలాస వస్తువు కాదు. కనుక వారికి కూడా సహేతుకమైన ధరలకే అందజేయాలి. ప్రభుత్వం అంటే లాభనష్టాలు బేరీజు వేసుకునే ప్రైవేటు సంస్థకాదు. ఒకప్పుడు మన నేతలు సౌర, పవన విద్యుత్ ఉత్పత్తితో విద్యుత్ చార్జీలు తగ్గుతాయని భరోసా ఇచ్చారు. కానీ తగ్గకపోగా భారీగా పెంచటం దురదృష్టకరం. కొన్ని ప్రైవేట్ సంస్థలతో జరిగిన ఒప్పందాల్లో జరిగిన అవకతవకల కారణంగా విద్యుత్ చార్జీలు పెరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. కనుక ఈ ప్రభుత్వం కూడా తమిళనాడు ప్రభుత్వం వలెప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని గత ప్రభుత్వ హయాంలో అదానీ సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకోవటమే గాక ఏనుగులు పోయేకంతను వదిలి చీమలు దూరేకంతను మూసినట్లు ఎంతో ఖర్చుతో కూడిన అదానీ కంపెనీ ఇచ్చే స్మార్ట్ మీటర్లను తిరస్కరించాలి. చార్జీల భారం తగ్గిస్తుందనీ, పరిపాలన గాడిలో పెట్టగలదని ఆశించి ఓటర్లు తెలుగు దేశాన్ని గెలిపించారు. కనుక గత ప్రభుత్వం పెంచిన ఆ చార్జీల భారం తగ్గించవలసిన నైతిక బాధ్యత ఈ ప్రభుత్వం పైనే వుంది. నానాటికి ద్రవ్యోల్బణం, ధరలు, చార్జీల భారం పెరుగుతుంటే కొద్దిమంది సంపన్న, ఉద్యోగ అధిక ఆదాయ వర్గాల వంటి వారు తట్టుకోగలిగారు గాని అత్యధిక శాతం ప్రజల ఆదాయం మాత్రం పెరగక ఇక్కట్లు పడుతున్నారు కనుక ఈ ప్రభుత్వమైనా గత ప్రభుత్వం పెంచిన పన్నుల భారం తగ్గిస్తే సామాన్య ప్రజానీకానికి మేలు జరుగుతుంది. ఇది అవకతవకలకు ఆస్కారం లేనీ, అందరికీ సమన్యాయం చేసే సంక్షేమ పథకంగానే భావించాలి. ●

# ప్ర'యాగం'లో ఏదీ జల'సంస్కారం'!

వరిగొండ కాశీ విశ్వేశ్వర రావు

ఇది భారతీయ సనాతన సంస్కృతిలో ఒక భాగం. పుణ్యనదుల్లో స్నానానికి, ఆచమనీయానికి స్వచ్ఛమైన నీరే ఉంటుందనే భావనతో భక్తులు నదీ స్నానాలాచరిస్తుంటారు. ఆ వెంటనే ఆచమనీయమూ. కానీ ప్రయాగరాజ్‌లోని మహాకుంభమేళా 'అమృత' స్నానాలకు వినియోగిస్తున్న నీరు స్వచ్ఛజలమేనా? అనే విషయంలో భక్తులను గందరగోళంలో పడవేసే రెండు రకాల విరుద్ధ భావనలు జనంలో వ్యాప్తి చెందుతున్నాయి. గంగా, యమున, సరస్వతీ, త్రివేణి సంగమం ఎంతో పవిత్రంగా భాసిల్లుతోంది. అది భక్తుల ఆధ్యాత్మిక భావాల నుంచి చెరిపేయలేనిది. సరస్వతీ నది ప్రవాహమార్గం గురించి ఎంతో చరిత్ర ఉన్నా ఆ నది త్రివేణి సంగమం వద్ద అంతర్వాహినిగా ఉంటుంది. సరిగ్గా మహాకుంభమేళా సమయంలోనే నదుల్లో కోలీఫామ్ బ్యాక్టీరియా అత్యధిక స్థాయిలో ఉన్నందున స్నానానికికానీ, ఆచమనానికి కానీ పనికిరాదంటూ కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జాతీయ హరిత ట్రిబ్యునల్‌కు సమర్పించిన నివేదిక విశేషాలు బయటపడ్డాయి. అలా అని ఈ నివేదిక సాకుతో ఉన్నట్టుండి మహాకుంభమేళాను అర్థాంతరంగా ముగించలేని పరిస్థితి తలెత్తింది. మహాశివరాత్రి వరకు సాగుతుంది. మరికొంతకాలం పొడిగించాలన్న విజ్ఞాపనలున్నాయి. అదృష్టవశాత్తూ కాలుష్య నియంత్రణ మండలి గంగాజల నాణ్యతపై నివేదికలో ప్రతి ఒక వంద మి.లీ లీటర్ల నీటిలో 2500 వరకు కోలీఫామ్ బ్యాక్టీరియాలుంటాయని అయినా ఆ నీరు స్నానానికి యోగ్యమేనని, ఇంతకన్నా బ్యాక్టీరియా రీడింగ్ దాటితే వ్యాధులు శరీరాన్ని సోకుతాయని విశ్లేషించింది. ఇది శాస్త్రీయ పరిశోధన ఎవరూ కాదనలేం. అయినా ఎన్నో కోట్లమంది భక్తులు అక్కడ ఎంతో పవిత్ర భావంతో స్నానాలచరిస్తారు. పుణ్యం లభించిందని, పాపప్రక్షాళన పొందగలిగామన్న సంతోషంతో ఇళ్లకు తిరిగి వెళ్తారు. వారిని సందేహాలతో బాధించే కన్నా సద్భావనతో స్వాగనంపడం మంచిది. కాగా కాలుష్య మండలి నివేదికను తోసిపుచ్చినా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మరికొన్ని మీమాంసలను వారి ముందుంచినట్లయింది. ఏకంగా గంగానది జిల్లాల్లో కొన్ని ప్రాంతాలలో ప్రతి 100 మి.లీ లీటర్ల నీటిలో 7900 నుండి 11వేలవరకు కోలీఫామ్ బ్యాక్టీరియాలున్నట్లు పరిశోధన మండలి తేల్చేసింది. అయితే కాలుష్యనియంత్రణ మండలి లెక్కలు కాకి లెక్కలు అనుకున్నారో, గంగాజలాల్లో ప్రవాహంలో అనిశ్చితి ఉండటాన్ని బట్టి కాలుష్య పరిస్థితులను యు.పి కాలుష్య నియంత్రణ మండలి కూడా ఆ అంశాలను పరిశీలిస్తున్నందున లీటరు నీటిలో మూడు మి.గ్రాములకంటే తక్కువ బయోలాజికల్ ఆక్సిజన్‌డిమాండ్ (బి.ఒ.డి) ఉంటే ఆ నీళ్ల స్నానానికి యోగ్యమేనని ప్రభుత్వాధినేతలు విశ్లేషించారు. నిజమే భక్తుల్లో అనుమానాలు తలెత్తకుండా సర్దిచెప్పుకోడం ప్రభుత్వాలు చేయాల్సిన పనే. కాదనలేం. సంగమ స్థలంలో 3.94 నుంచి 5.29వరకు బిఒడి స్థాయిలున్నట్లు కేంద్రకాలుష్య నియంత్రణ మండలి వెల్లడించింది. ఇంత గట్టి హెచ్చరిక చేస్తూనే ఆతర్వాత మంచినీటిని గంగా నదిలోకి వదలడం వల్ల దాని స్థాయి తగ్గిందని చెప్పడం



చూస్తే, సరిగ్గా మహాకుంభమేళా సందర్భంలో ఇంత'కాలుష్య' రచ్చ అవసరమా అనిపిస్తుంది. కర్ర విరగకుండా పాము చావకూడని రీతిలో ఈ అభిప్రాయం వెల్లడైంది. సాధారణంగా భక్తజనసందోహం పవిత్ర గంగా నది ఎంతోస్వచ్ఛమైన నీటితో శాంతంగా ఉంటుందని, అక్కడ స్నానం తమలోని కశ్మలాన్ని తొలగించి చర్మవ్యాధులనుంచి ఉపశమనం కలిగిస్తుందని భావిస్తారు. అదే భావనతో స్నానాలు చేస్తారు. కాగా ఈ విషయాలపై ఇప్పుడు ప్రజల్లోకి విడుదలచేసి, సందేహాలు కల్పించడంమంచిది కాదని ఆ కేంద్ర సంస్థలేవీ ఆలోచించినట్లులేదు. అయితే ఈ అంశంపై కాలుష్యమండలి నివేదిక లోపభూయిష్టమని, పాత నమూనాలతో నివేదిక సమర్పించినట్లుందని, వాటిని నియంత్రించడంలో ఎలాంటి చర్యలు చేపట్టారో జాతీయ హరిత ట్రిబ్యునల్ మండిపడింది. ఫీకల్ కోలీఫామ్‌ల స్థాయిల గురించి ఎక్కడా చెప్పకుండా సమర్పించిన నివేదిక సరైన వివరాలు లేకుండానే నీటి నాణ్యత గురించి ఓ నిర్ణయానికి రావడంపట్ల ఆగ్రహం వెలిబుచ్చింది. ఇలాంటి నివేదికపైమళ్లీ ప్రత్యేకించి ఉత్తరప్రదేశ్‌ముఖ్యమంత్రి యోగికి సందేహనివృత్తి చేసే పని పెట్టినట్లున్నారు. శాస్త్రీయ పరిశోధనలు ఇలా వివరిస్తుంటే పాపం ఆయనేమి చెప్పగలరు అని సందేహం తలెత్తక మానదు. నిత్యం సనాతన ధర్మమే గొప్పదని భావించే యోగి పుంగవుడాయన. జలకాలుష్యం ఎన్నో ఆరోగ్య ప్రమాదాలు తెచ్చిపెడుతుందని ప్రపంచ ఆరోగ్యసంస్థ హెచ్చరించినా, యోగి తనధోరణిలో గంగాజలం స్నానానికి, ఆచ మనానికి, అనుపానానికి పనికి వస్తుందని నమ్మబలికారు. అతితక్కువ సమయంలో గర్భాశయానికి చేరి ప్రాణహాని కలిగించే న్యూఢిల్లీ మెటాలో బీటా లాక్టమేస్ ఎన్‌డిఎం-1 బ్యాక్టీరియా గంగానదిలో ప్రమాదకరమైనస్థాయిలో ఉన్నట్లు గతకాలం నాటి పరిశోధనలు చెబుతున్నాయి. అదొకమొండి బ్యాక్టీరియా. పిల్లల్లో తీవ్ర ఇన్‌ఫెక్షన్‌లు కలిగిస్తుంది. అది అంతమైనట్లుకానీ, ఇక రాదని కాని చెప్పే ఏ పరిశోధనా మనకు అందుబాటులోలేదు. ఇలాంటి పరిస్థితుల్లో జల సామాన్యమైన రీతిలో బ్యాక్టీరియామీద యుద్ధం ప్రకటించలేం. అలాఅని ప్రజల నమ్మకాలనూతుడిచిపెట్టలేం. వారి ఆరోగ్యంపై జరిగే బ్యాక్టీరియా దాడులనూ నిరోధించలేం. ఈనేపథ్యంలో ప్రభుత్వాలు, కాలుష్యనివారణ పథకాల కన్నా ముందుగా సందేహాలు కల్పించే సంస్థలకు కనీస 'జల' సంస్కారం అబ్బేటట్లు చూడటం ముఖ్యం. అందుచే మహాకుంభమేళాను ఇక పొడిగించకుండాస్వస్తివాచకం పలకడమే మేలనే అభిప్రాయాలున్నాయి. ఎన్నితొక్కిసలాట ఉదంతాలు జరుగుతున్నా గత దుస్సంఘటనల నుంచి గుణపాఠాలు నేర్చుకోని ప్రభుత్వాల ధోరణి వలననే మళ్లీ మళ్లీ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం వారేమిసెలవిచ్చినా ప్రయాగ్‌రాజ్ దుర్ఘటనకు దారి తీసిన సంఘటనలు వేరే ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌కు చేరుకోవాల్సిన ఏరైలైనా, ఏ స్థాయి రైలైనా అయిదు ప్లాట్‌ఫారమ్ ఉన్న అజ్మీరీ గేట్ టెర్మినల్ వద్ద ఆగాల్సిందే. తొక్కిసలాట జరిగిన ఈ న్యూఢిల్లీ రైల్వేస్టేషన్ ఆనుపానులు, రద్దీసమయాల గురించి తెలియని రైల్వే అధికారులెవరూ లేరు. సాధారణ ప్రయాణీకులంతా ఇక్కడ ప్రయాగ్‌రాజ్ ట్రెయిన్‌లు ఎక్కాల్సినవారే. రోజూ ఆస్టేషన్‌లో ఏడువేల టిక్కెట్లు విక్రయిస్తారు. కానీ ప్రమాదం జరిగిన శనివారం నాడు మొత్తం 9600జనరల్ టిక్కెట్లు విక్రయించారు. వీరుగాక రిజర్వేషన్‌లేని ప్రయాణికులు పదివేలమంది ఉంటే అసలు టిక్కెట్‌లేని ప్రయాణీకులూ సర్వసాధారణం. అన్నిఅంశాలూ కళ్లెదుటేఉన్నా అంచనా వేసుకోకుండా ఓముందస్తు ప్రణాళిక లేకుండా రైల్వేశాఖ, ప్రభుత్వ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు సాధారణ జనం కర్మకు వారిని వదిలేయడం క్షమార్హంకాదు. ఎవరి నిర్లక్ష్యం ఎంతపాలన్న విషయం ఇప్పట్లోతేలేదికాదు. ఈలోగాఇలాంటి దుర్ఘటనలు జరగకుండా ఆయాప్రభుత్వాలు చూడగలవోలేదో కూడా చెప్పలేం! అందుకే ప్రయాగ్‌రాజ్ పేరిట అధికారికంగా అక్కడా, ఇక్కడా వెరశి 24 మందికి నీళ్లొదిలేశాం. ●

## ఇంటి స్థలాలు కేటాయించాలని సిపిఐ ధర్నా



వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**పెద్దవడుగూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

మండలంలోని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడుయాదవ్, సిపిఐ సీనియర్ నాయకులు నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలతో పాటు కంకర, సిమెంట్, ఇనుము, తదితర సామాగ్రిని ఉచితంగా అందించాలని, క్షేత్రస్థాయిలో ఇంటింటికి సచివాలయం సిబ్బంది పనిశీలించి నివేశన స్థలాలను లేని వారిని గుర్తించి ఆన్‌లైన్‌లో అర్జీలు నమోదు చేసి అర్హులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వారు కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు హుస్సేన్‌పీరా, ఆదినారాయణ, రంగనాయకులు, సుధాకర్‌గౌడ్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో రూ. 4 లక్షల ఆస్తినష్టం

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**




తాడిపత్రి మండలం చుక్కలూరు గ్రామంలో సోమవారం షేక్ హాజీవలి అనే వ్యక్తి ఇంటిలో సంభవించిన విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా దాదాపు 4 లక్షల వరకు ఆస్తినష్టం సంభవించిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇన్వర్టర్, ఫ్రిడ్జ్ షార్ట్‌స్క్యూట్ కావడంతో తీవ్ర అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో ఫ్రిడ్జ్, టివి, 8 బియ్యం బస్తాలు, బీరువాలోని ఇంటి పత్రాలు, పట్టుచీరలు పూర్తిగా దగ్ధమయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో ఇంటిలోని వారికి ఏమి జరగలేదు. సమాచారం అందిన వెంటనే ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. విషయం తెలుసుకున్న గ్రామ కార్యదర్శి జె.సి రవి పరిశీలించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన




వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**యాడికి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు గ్రామంలో లయన్స్‌క్లబ్, లియోక్లబ్ ఆధ్వర్యంలో సోమవారం శంకర కంటి ఆసుపత్రి బెంగుళూరు వారి సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని అధ్యక్షులు సూర్యనారాయణ తెలిపారు. ఈ వైద్యశిబిరంలో 60 మంది పాల్గొనగా వారిలో 25 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చల్లా సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతి నెలా బెంగుళూరు వారి సహకారంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని దీంతో చాలా మంది పేదవారు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. వైద్యశిబిరానికి హాజరైన వారికి హోటల్ నాగేంద్ర భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్ ఇస్మాయిల్, లయన్ అల్లాబకాష్, లయన్ శేషానందరెడ్డి, లయన్ మురళీకృష్ణ, లయన్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## చక్రభీమలింగేశ్వరునికి విశేషపూజలు

**పెద్దపప్పూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



మండలంలోని చిన్నపప్పూరు గ్రామ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన చక్రభీమలింగేశ్వరస్వామికి సోమ వారం విశేషపూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చకులు బాలు స్వామి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. మాఘమాసం చవరి సోమ వారం సందర్భంగా స్వామివారిని వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలం కరించారు. అదేవిధంగా శ్రీఅశ్వత్థ నారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు అశ్వత్థానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.

## పెద్దమ్మతల్లి జాతరకు ఏర్పాట్లు

**ముదిగుబ్బ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



జాతరకు ముస్తాబైన పెద్దమ్మతల్లి

మండల కేంద్రమైన ముదిగుబ్బ పాతూరులో వెలసిన గ్రామ దేవత పెద్దమ్మతల్లికి శివరాత్రి పురస్కరించుకుని జాతర నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలను నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు అన్నంనేని దామోదర్‌నాయుడు తెలిపారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్రామ పెద్దల సహకారంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు. ప్రతి ఏటా శివరాత్రి సందర్భంగా జరిగే ఈ ఉత్సవాలకు మండలం నుండే కాకుండా అనంతపురం, కడప, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఈ జాతరలో పాల్గొంటారన్నారు. మొదటి రోజు బుధవారం మహాశివరాత్రి రోజు అమ్మవారిని వెండి ఆభరణాలు, వివిధ రకాల పుష్పాలతో అలంకరించి పల్లకిలో తెల్లవారుజాము వరకు గ్రామంలో ఊరేగిస్తారన్నారు. రెండవ రోజు గురువారం తెల్లవారుజామున పాతూరికి రెండు కిలోమీటర్ల దూరంలో వున్న గుండోళ్లబావి వద్ద వెలసిన నల్లలమ్మ గద్దె మీద పెద్దమ్మతల్లి పల్లకిని వుంచి అమ్మవారికి పొట్టేళ్లు మేకలు కోళ్లు సమర్పిస్తారన్నారు. ఈ జాతరలో పాల్గొంటున్న మహిళలు అమ్మవారికి చీరలు, గాజులు, ఒడిబియ్యం సమర్పిస్తారు. మూడవ రోజు శుక్రవారం యదాస్థానంలో పెద్దమ్మతల్లిని వుంచి ఆలయం ఆవరణలో జాతరను నిర్వహిస్తారు. జాతర చివరిరోజున ఆలయ ప్రాంగణంలో భక్తులను ఆకర్షించే విధంగా వివిధ రకాల ఆటబొమ్మలు, గాజుల దుకాణాలు రోడ్డుకు ఇరువైపులా భారీగా ఏర్పాటు చేయనున్నారు. భక్తులు పొట్టేళ్లు, మేకలు అమ్మవారికి సమర్పించినా పెద్దమ్మతల్లికి మాత్రం బెల్లం పొంగలిని నైవేద్యంగా పెట్టడం ఇక్కడి ఆనవాయితీ అని ఆలయం కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## కిశోర వికాసంపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**యాడికి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఐసిడిఎస్ సిడిపిఒ షాజిదాబేగం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు కిశోర వికాసంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కిశోర బాలికల సమస్యలు వాటి పరిష్కార మార్గాలు, నేటి సమాజంలో జరుగుతున్న వివిధ రుగ్మతలు, వాటి నిర్మూలనకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, కిశోర బాలికలు ఆత్మరక్షణ కొరకు వివిధ చిట్కాలు, శారీరక మానసిక వికాసము, తదితర వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డేనియల్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శంషాద్‌బేగం, ఐసిడిఎస్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకలను ఆహ్వానం అందజేత



మాజీ కౌన్సిలర్‌కు ఆహ్వానపత్రిక అందచేస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని అంబాభవానినగర్‌లో వెలసిన శ్రీఅంబాభవాని దేవాలయంలో మూడు రోజుల పాటు మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు సంబంధించి ఆహ్వానపత్రికను స్వకులసాలి సమాజ సభ్యులు సోమవారం 23వవార్డు మాజీ కౌన్సిలర్ జయచంద్రారెడ్డికి అందచేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్వకులసాలి సమాజం స్టేట్ ప్రెసిడెంట్ కాంబ్లె నాగేష్, తాడిపత్రి స్వకులసాలి సమాజం ప్రెసిడెంట్ కేందోలే చంద్రశేఖర్, జిందే నాగేశ్వరరావు, ఎల్ఐసి అనిల్, జిందే సాకేత్, తదితరులు పాల్గొన్నారు.

## నరమృగవాహనంపై ఊరేగిన పరమేశ్వరుడు

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గ రామ లింగేశ్వరస్వామి సోమవారం రాత్రి నరమృగవాహనంపై పుర వీధుల్లో ఊరేగారు. ఉద యం అర్చకులు శంకరయ్య శర్మ, గిరి శర్మలు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. ఇందులో భాగంగా గణపతి పూజ నిర్వహించారు. అలాగే శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి, నవ గ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా రాత్రి స్వామివారు నరమృగవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజినేయులు, కమిటీ సభ్యులు పరిశె చంద్రశేఖర్, చంద్రమోహన్‌నాయుడు, ఆలయ సిబ్బంది విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయికుమార్‌ఎంటర్ ప్రైజస్ యజమానులపై చర్యకు డిమాండ్

**- బళ్లారి ఏపీఎంసీలో దళారీలు, వర్తకుల మధ్య భిన్నాభిప్రాయాలు**



ఏపీఎంసీ మార్కెట్‌లో శ్రీ సాయికుమార్ ఎంటర్ ప్రైజస్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలంటున్న రైతులు

**బళ్లారి, ఫిబ్రవరి24, ప్రభాతవార్త**

నగరంలోని ఏపీఎంసీ మార్కెట్‌లో దళారీలు, వర్తకుల మధ్య విబేధాలు తలెత్తడంతో రైతులు తీసుకొచ్చిన పంట ఉత్పత్తులకు టెండర్ జరగకపోవడంతో వ్యాపారాలు నిలిచిపోయి రైతులకు నష్టం తెచ్చిపెట్టే పరిస్థితి దాపరించింది. దీనిని చక్కదిద్దేందుకు ఏపీఎంసీ అధికారులు నానా అగచాట్లు పడినా ఫలించకపోగా, పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. దీనికంతటి కారణం ఏపీఎంసీలోని శ్రీ సాయికుమార్ ఎంటర్ ప్రైజస్ వారే కారణమని, సదరు యజమాని ఆనంద్‌బాబుపై చర్య తీసుకుని, టెండర్ల ప్రక్రియ నడపాలని దళారీ వర్తకుల సంఘం డిమాండ్ చేసింది. సంఘం అధ్యక్షుడు టి.చిందానందప్ప, ప్రధాన కార్యదర్శి ఎం.గురుస్వామి తదితరులు ఏపీఎంసీలో శ్రీ సాయికుమార్ ఎంటర్ ప్రైజస్ యజమాని ఆనంద్‌బాబు వేరుశనగకాయల కొనుగోలుదారుడిగా ఉన్నట్లు, దళారీల దుకాణంలో రైతుల సరుకును టెండర్‌కు పెట్టినప్పుడు రైతుల నుంచి తక్కువ ధరకు మాట్లాడి, అనంతరం హెచ్చు ధరకు టెండర్లు వేసి రైతులను మోసం చేస్తున్నాడని ఆరోపించారు. దీంతో అతడి దుకాణం ఇరుగుపొరుగున గల దుకాణాలకు వచ్చిన రైతులకు, దళారీలకు ఇబ్బంది సృష్టిస్తున్నాడని ఆరోపించారు. రైతులకు ఇటువంటి ఇబ్బంది తలెత్తకూడదనే ఉద్దేశ్యంతో వారికి టెండర్లు రాకుండా దళారీ వర్తకుల సంఘం నిర్ణయించినట్లు శ్రీ సాయికుమార్ ఎంటర్ ప్రైజస్‌కు టెండర్ ఇస్తే మాత్రం ఇక మీదట వేరుశనగ కొనుగోలుదారులు టెండర్‌లో పాల్గొనరని హెచ్చరించారు. రైతుల శ్రేయస్సు దృష్ట్యా ఎం.ఆనంద్‌బాబు టెండర్‌లలో పాల్గొనకుండా చూడాలని ఏపీఎంసీ అధికారుల్ని కోరారు. ఒకవేళ టెండర్‌లకు అవకాశం ఇస్తే తాము వచ్చే సోమవారం నుంచి ఏపీఎంసీ మార్కెట్‌ను బంద్ చేస్తామని టి.చిందానందప్ప, ఎం.గురుస్వామిలు హెచ్చరించారు.

## బస్ కండక్టర్‌పై ఫోక్సో కేసును రద్దు చేయాలంటూ ప్రతిఘటన

**బళ్లారి, ఫిబ్రవరి24, ప్రభాతవార్త**

బెళగావి జిల్లాలో కర్ణాటక ఆర్టీసీ బస్ డ్రైవర్లు, కండక్టర్లపై మహారాష్ట్రలోని మరాఠీ భాష యువకులు మరాఠీలో మాట్లాడాలని బెదిరిస్తూ గూండాయిజం చేస్తున్న చర్యను నగరంలోని క్రాంతివీర సంగొల్లి రాయన్న కన్నడహిత రక్షణ వేదిక బళ్లారి జిల్లాశాఖ తీవ్రంగా ఖండించింది. కన్నడపర సంఘసంస్థలకు చెందిన కార్యకర్తలు సోమవారంనాడు సా ్థనిక డీసీ కార్యాలయంలో నినాదాలు చేస్తూ ప్రతిఘటన చేపట్టారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు రాసిన వినతి పత్రాన్ని జిల్లాధికారి కార్యాలయం అధికారికి అందజేసిన వేదిక గౌరవాధ్యక్షులు రవి కారమంచి, జిల్లాధ్యక్షుడు బట్టే ఎర్రిస్వామి తదితరులు దాడులకు పాల్పడిన యువకుల్ని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బెళగావి జిల్లా మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో కేఎస్ఆర్టీసీ బస్సుల డ్రైవర్లు, కండక్టర్లపై ఎంఈఎస్, శివసేనలకు చెందిన కార్యకర్తలు మరాఠీ భాషలో మాట్లాడాలని, టికెట్ తీసుకోవడం నిరాకరించి దౌర్జన్యానికి పాల్పడిన ఘటన ఖండనీయమని ఆరోపించారు. దాడికి పాల్పడిన దుండగుల్ని తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేసిన వారు, అటువంటి వ్యక్తుల్ని తక్షణమే రాష్ట్రం నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. కండక్టర్లపై నమోదు చేసిన ఫోక్సో కేసును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## అనారోగ్యంతో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మృతి





బడా సుబ్బిరెడ్డి (ఫైల్‌ఫోటో)

బడా సుబ్బిరెడ్డి మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న రాంభూపాల్

**కదిరి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

అనారోగ్యంతో సిపిఎం పార్టీ నాయకులు, రైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి(55) సోమవారం తెల్లవారుజామున మృతిచెందారు. సుబ్బిరెడ్డి సిపిఎం పార్టీలో పలు కీలక పదవులు అనుభవించడంతోపాటు రైతు సమస్యలు, పేదల పక్షాన పోరాటంపై అనేక ఉద్యమాలు చేసి మంచి గుర్తింపును తెచ్చుకున్నారు.

### సుబ్బిరెడ్డి పార్టీకి తీరని లోటు : సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంభూపాల్

రైతు సంఘం జిల్లా కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడన్న విషయం సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంభూపాల్ బడా సుబ్బిరెడ్డి సొంత గ్రామమైన కదిరి రూరల్ మండలంలోని వరిదిరెడ్డిపల్లిలో ఆయన మృతదేహంపై పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సుబ్బిరెడ్డి మ ృతి రైతు సంఘానికి, సిపిఎం పార్టీకి తీరని లోటని సుదీర్ఘ కాలం పాటు రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు.

### రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తిని కోల్పోయం : సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్

రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాడే కామ్రేడ్ సుబ్బిరెడ్డిని కోల్పోయామని సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదరివర్గ వేమ యాదవ్ తెలిపారు. బడా సుబ్బిరెడ్డి అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకుని ఆయన స్వగ్రామం వరిదిరెడ్డిపల్లిలో మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర ్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, సత్యసాయి జిల్లా సీపీఎం కార్యదర్శి ఇంతియాజ్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కేశవరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి జిఎల్ నరసింహులు, సిఐటియు నాయకులు జగన్‌మోహన్, ఎస్ఎఫ్ఐ నాయకులు బాబ్‌జాన్, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని సుబ్బిరెడ్డికి నివాళులు అర్పించారు.

## స్పేస్ కళాశాలలో ఘనంగా ఫేర్‌వెల్ డే వేడుకలు




ఫేర్‌వెల్ డేలో పాల్గొన్న కళాశాల చైర్మన్, సిబ్బంది

**కదిరి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

కదిరి రూరల్ మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లిలో ఉన్న స్పేస్ జూనియర్ కళాశాలలో సోమవారం ఫేర్‌వెల్‌డేను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హరీష్ పాఠశాల అడ్వైజర్ ప్రశ్యాంత్, ప్రిన్సిపాల్ కిరణ్‌లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకుని మంచి మార్కులు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్యపై శ్రద్ధ వహిస్తేనే గమ్యం సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే మంచి మార్కులు వస్తాయని, అలాగే పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండాచదవాలని సూచించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో గ్యారంటీ యోజనలు కొనసాగుతాయి



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న రాష్ట్ర న్యాయశాఖ మంత్రి హెచ్.కె.పాటిల్

**బళ్లారి, ఫిబ్రవరి24, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎటువంటి కారణానికి గ్యారంటీ యోజనలు నిలిపే ప్రసక్తేలేదని, నిరంతరంగా కొనసాగుతాయని, త్వరలోనే గృహలక్ష్మి, గృహజ్యోతి లబ్ధిదారులకు వారి ఖాతాల్లో డబ్బు జమ చేస్తామని రాష్ట్ర న్యాయశాఖ, పర్యాటకశాఖ మంత్రి హెచ్.కె.పాటిల్ తెలిపారు. బళ్లారిలో ఓ ప్రయివేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. గ్యారంటీ యోజనలకు నిధుల కొరత లేదని, కొన్ని పత్రికల్లో వస్తున్న వార్తల్లో నిజంలేదని, కొన్ని సాంకేతిక కారణాల వల్ల నిధుల విడుదల ఆలస్యమయ్యిందని, రెండు, మూడు రోజుల్లోగా గృహలక్ష్మి డబ్బు జమ చేయబడుతుందని చెప్పారు. అలాగే విద్యుత్‌శాఖ (ఎస్కాం) విభాగాలకు గృహజ్యోతి స్కీం కింద ఉచిత విద్యుత్ లబ్ధిదారులకు జమ చేయాల్సిన నిధులు విడుదల కూడా త్వరలోనే జరుగుతుందన్నారు. గ్యారంటీ యోజనల నుంచి ఎటువంటి ఆర్థిక భారం ప్రభుత్వంపై లేదని తెలిపిన మంత్రి రూ.58 వేల కోట్ల నిధులు జమ చేయడం మామూలు విషయం కాదని, ప్రజల కోసం గ్యారంటీ యోజనలు ప్రారంభించాం. కొంత ఆలస్యం జరిగి ఉండొచ్చు, గ్యారంటీ యోజనలు మాత్రం నిరంతరంగా కొనసాగుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏ ఎమ్మెల్యే గ్యారంటీ యోజనలకు వ్యతిరేకంగా మాట్లాడలేదని తెలిపిన ఆయన గ్యారంటీ యోజనలు నిలిపివేయాలని ఎవరూ చెప్పలేదని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు. మరో పది రోజుల్లో రాష్ట్ర బడ్జెట్ సమావేశం ఉన్నదని, బడ్జెట్‌లో దీనికి సరైన సమాధానం లభిస్తుందని చెప్పారు. కేపీసీసీ అధ్యక్షుడి మార్పు విషయమై ఎక్కడా మాట్లాడకూడదని హైకమాండ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని, కావునా ఆ విషయమై తానేమి మాట్లాడనని, సీఎం మార్పు, కేపీసీసీ అధ్యక్షుడి మార్పుకు సంబంధించి హైకమాండ్ తీసుకునే నిర్ణయం మీదే ఆధారపడుతుందని, దీనిపై అనవసర చర్చ లేదని దాట వేశారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే కూడా దీనిపై కాంగ్రెస్ నాయకులు ఎక్కడా మాట్లాడకూడదని సూచనలు చేశారని మంత్రి హెచ్.కె.పాటిల్ స్పష్టం చేశారు.

## విశ్వభారతి పాఠశాలలో ఘనంగా సైన్స్‌డే



సైన్స్‌డే సందర్భంగా నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

**ముదిగుబ్బ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

సైన్స్‌డే సందర్భంగా మండల కేంద్రమైన ముదిగుబ్బలోని విశ్వభారతి పాఠశాలలో విద్యార్థులు పలు నమూనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఇఒ వేమనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ నమూనాలను చంద్రశేఖర్, బాలుర హైస్కూల్ సైన్స్ అసిస్టెంట్ సాయినాథరెడ్డి, కృష్ణాపురం హెచ్ఎం బాలాజీకుమార్, చిదరంబరెడ్డిలు జడ్జిలుగా వ్యవహరించి విద్యార్థులు చేపట్టిన నమూనాలను పరిశీలించి ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా ప్రథమ బహుమతి రక్తనమూనాలు, బిపి పరిశీలించిన విద్యార్థులు నివేదిత, శిల్ప, యోగామృత, బృందావని, రవీనాలకు ప్రథమ బహుమతి అందచేశారు. ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థులు హైడ్రాలిక్ పవర్ రోబోటిక్ తయారు చేసిన విశాల్, హేమంత్, సంతోష్‌లకు అందచేశారు. అదేవిధంగా తృతీయ బహుమతి విండ్ థర్మల్ పవర్ రోబోటిక్ నమూనా తయారు చేసిన చంద్రప్రియ, సునీత అనే విద్యార్థులకు తృతీయ బహుమతి అందచేశారు. పాఠశాల కరస్పాండెంట్ సింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కల్పించేందుకు అదేవిధంగా ప్రస్తుతం వున్న జనరేషన్‌కు ధీటుగా సైన్స్‌పై పూర్తిగా అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు పరిజ్ఞానం పెంపొందించు కునేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతామని కరస్పాండెంట్ సింగారెడ్డి పేర్కొన్నారు.

## సోలార్ వద్దు-సాగు చేస్తున్న రైతులకు పట్టాలివ్వండి

**నంబులపూలకుంట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

సోలార్ పవర్‌ప్లాంట్ వద్దని, ప్రభుత్వం భూమిని సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు మంజూరు చేయాలంటూ పంచాయితీకి చెందిన పలువురు రైతులు అధికారులను కోరారు. ఈ సందర్భంగా రైతులు సోమవారం మండల పరిధిలోని మర్రికొమ్మదిన్నె పంచాయితీలో ప్రభుత్వం ఏర్పాటు చేయించిన పలువురు రైతులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. మెగా అల్ట్రా సోలార్ పవర్ నిర్మాణం కోసం మర్రికొమ్మదిన్నె గ్రామంలో తహశీల్దారు దేవేంద్రనాయక్, ఎంపిడిఓ అంజినప్ప ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణకు గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ.. మర్రికొమ్మదిన్నె పంచాయితీలో సర్వే నెంబర్ 179-1లో 894,52 ఎకరాలలో ఉన్న ప్రభుత్వ భూమిలో సోలార్ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. ఈ నిర్మాణానికి ప్రజలు, రైతుల నుంచి ఎటువంటి ఆక్షేపణలు ఉన్నా లిఖిత పూర్వకంగా అర్జీలు ఇవ్వాలని సూచించారు. రైతులు స్పందిస్తూ పంచాయితీలోని ప్రభుత్వ భూమిలో సుమారు 500 మంది రైతులు ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్నామని, వారందరికీ పట్టాలిచ్చిన తర్వాతనే సోలార్ నిర్మాణం చేపట్టాలని తహశీల్దార్‌కు అర్జీ ఇచ్చారు. తాము వ్యవసాయం, ఆవులు, గొర్రెలు లాంటి పశుపోషణపైనే జీవనం సాగిస్తున్నామని, ఈ భూమి కూడా పోతే ఎలా బ్రతక గలుగుతామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు అన్యాయం చేయదలిస్తే ప్రజా సంఘాలతో కలిసి ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమం చేయడానికైనా వెనుకాడబోమని తెలిపారు.

## అర్హులకు ఇంటి స్థలం ఇంటి నిర్మాణం చేపట్టాలి

**-సి.పి,ఐ అనుభంద సంస్థ నాయకుల డిమాండ్**



కార్యక్రమంనుద్దేశించి మాట్లాడుతున్న అంజన్‌బాబు

**తలుపుల,ఫిభ్రవరి24,ప్రభాతవార్త:**

అర్హులైన పేదలందరికి ఇంటి స్థలం,ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని సి.పి,ఐ అనుభంద సంస్థ దళిత హక్కుల పోరాట సమితి ఆద్వర్యంలో పేదల నుంచి ఇంటి కోసం వినతి పత్రాలు సీ ్వకరించారు.సోమవారం మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి,జిల్లా దళితుల కులపోరాట సమితి కార్యదర్శి అంజన్ బాబు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కదిరప్ప,జిల్లా కౌన్సిల్ సభ్యులు హుసాన్,మండల కార్యదర్శి ఈశ్వరయ్య ఆద ్వర్యంలో ప్రజలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు కూడు,గుడ్డ,,నీడ నినాదంతో అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో పేదవాడికి పట్టణాల్లో రెండు సెంట్లు,గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5లక్షలు వ్యయంతో ఇంటి నిర్మాణం చేస్తామని చెప్పి,అధికారం చేపట్టినప్పటి నుంచి కాలయాపన చేస్తోదన్నారు.పేద వాళ్ళకు ఇంటి స్థలం,ఇంటి నిర్మాణం చేపట్టే దాకా కమ్యూనిష్టు పార్టీ పేదలకు అండగా ఉంటుందన్నారు.పేదలకు అనువైన స్థలం మండలంలో ప్రభుత్వ భూమి ఉందన్నారు.గత జగన్ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో ఒకటిన్నర సెంటు,పట్టణాల్లో ఒక సెంటు స్థలం ఎక్కడా సరిపోక మద్యలోనే చాలా వరకు ఆగిపోయాయన్నారు.ఈ ప్రభుత్వమైనా అర్హులైన పేదలందరికి ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.వచ్చే 3వ తేదీ సోమవారం కలెక్టరేట్‌కు తప్పక హాజరు కావాలని ప్రజలకు సూచించారు.

## ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన సిఐ

**నంబులపూలకుంట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిఐ నాగేంద్ర, ఎస్ఐ వలిబాషా

శివరాత్రి సందర్భంగా తిమ్మమ్మ మర్రిమానులో జరిగే ఉత్సవ ఏర్పాట్లను రూరల్ సిఐ నాగేంద్ర స్థానిక ఎస్సై వలిబాషా, తలుపుల ఎస్సై నరసింహులు పరిశీలించారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లకూడదని, పిక్ ప్యాకేటర్లపై నిఘా ఉండాలని సిబ్బందిని రూరల్ సిఐ సూచించారు. ఉత్సవాలు జరిగే మూడు రోజులు పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారని తెలిపారు.

## గర్భిణీలకు పౌష్టికాహారం

**తనకల్లు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



పౌష్టికాహారం అందజేస్తున్న దృశ్యం

తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ సత్యన్న సేన సభ్యుల అధ్వర్యంలో ఈరోజు గర్భిణీ స్త్రీలకు ఆరు రకాల పౌష్టిక ఆహారాన్ని అంద జేయడం జరిగింది. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కరోనా సమయంలో తరువాత కూడా అనేక సేవా కార్య క్రమాలను నిర్వహిస్తూ దానికి కొనసాగింపుగా వీరికి ప్రతి నెలా అమృత పౌష్టిక ఆహారాన్ని డెలివరీ అయ్యేవరకు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి ప్రధాత అయిన సత్యకుమార్ యాదవ్ వందేమాతరం టీం సభ్యులు బాగేపల్లి అశోక్, టీచర్ రమణ,విశ్వనాథ, నవీన్,సుధాకర,బాగేపల్లి శ్రీనాథ్ పాల్గొన్నారు.

# ఘనంగా కూచిపూడి నృత్యోత్సవం

**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



నాట్య బృందానికి బహుమతులు ప్రధానం దృశ్యం

పట్టణంలో కూచిపూడి కళా కేంద్రంలో గురువు నటరాజ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కుమారి కందికేరి కీర్తన బృందం రాయలసీమ నృత్యోత్సవ కార్యక్రమాలు రెండు రోజుల నిర్వహించడం జరిగింది. మూడవ రోజు ముగింపు కార్యక్రమ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి టిడిపిపట్టణఅధ్యక్షులు పరిసే సుధాకర్, ఆలయకమిటీచైర్మన్ చెన్నంశెట్టి జగదీష్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారుమాట్లాడుతూ సాంప్రదాయంగా వస్తున్న నృత్యకళలు కనుమరుగవుతున్న నేపథ్యంలో పట్టణంలో ఇలాంటి నృత్య పోటీలు జరగడం వలన ప్రాచీన కళలను మరువకుండా కాపాడుకునేందుకు ఇలాంటి నృత్య కార్యక్రమాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. గురువులు నటరాజ కృష్ణమూర్తి మాట్లాడుతూ నృత్య పోటీలకు పిల్లలనుప్రోత్సహించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాష మరియు సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో విజయవంతంగా కార్యక్రమం మూగియడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కార్యవర్గ సభ్యులకు తల్లిదండ్రులకు అభినందనలు తెలుపుతూ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి లక్ష్మీ గోవింద చౌదరి, కలవల మహేష్, పుల్లయ్య, దేవి శ్రీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో విద్యార్థిని మృతి

**సోమందేపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



మృతి చెందిన విద్యార్థిని ఫైల్ ఫోటో

అనారోగ్యంతో విద్యార్థిని మృతి చెందిన సంఘటన సోమందేపల్లి మండల కేంద్రంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని షిరిడి నగర్ నివాసి శంకర ఆదిలక్ష్మి పురుషోత్తం దంపతుల ఏకైక కుమార్తె శంకర వర్ష సోమందేపల్లి హైస్కూల్ నందు ఎనిమిదవ తరగతి సి సెక్షన్ చదువుతోంది. చేనేత వృత్తి తో జీవిస్తున్న తల్లిదండ్రులు కుమార్తె అనారోగ్య విషయమై రూ 4.లక్షల రూపాయలు ఖర్చుపెట్టిన ఫలితం దక్కలేదు. ఈ చిట్టి తల్లి ఆరోగ్యంగా తిరిగి రావాలని పాఠశాల తోటి విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు దైవాన్ని ప్రార్థించారు. అయినప్పటికీ ఆ చిన్నారి ఆదివారం రాత్రి అనంతపురంలోని సవేరా హాస్పిటల్ నందు తుది శ్వాస విడవడం జరిగింది. ఆ తల్లిదండ్రులకు మనోధైర్యం కల్పిస్తూ, చిన్నారి ఆత్మ శాంతించాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

# అగ్నికి ఆహుతైన గడ్డివాము

## దాదాపు రెండు లక్షలు నష్టం

**గుడిబండ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



అగ్నికి ఆహుతవుతున్న గడ్డి వాము

మండల పరిధిలోని మద్దనకుంట గ్రామంలో క్రిష్టప్ప అనే రైతుకు చెందిన గడ్డివాము అగ్నికి ఆహుతయ్యింది. ఈ సందర్భంగా రైతు క్రిష్ణప్ప మాట్లాడుతూ దాదాపు రెండు లక్షల రూపాయల విలువైన గడ్డివాముకు ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారని ఆగంతకులను గుర్తించి శిక్షించాలని, అలాగే ప్రభుత్వం ఆర్థికంగా నష్టపోయిన తమకు న్యాయం చేయాలని కోరుతూ పోలీస్ స్టేషన్, తహాశీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందజేశామని తెలిపారు.

# భారీగా రాత్రి వేళల్లో చోరీకి గురైన బోర్ల కేబుల్ వైర్లు

## ఆందోళనలో రైతాంగం

**అమరాపురం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



త్రాగునీటి బోర్ వద్ద కేబుల్ వైర్ చోరీ దృశ్యం

మండల పరిధిలో బసవనపల్లి గ్రామ పరిసరాల్లో ఉన్న రైతుల బోర్ల వద్ద ఆదివారం రాత్రి కేబుల్ వైర్ల చోరీ జరిగినట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హేమావతి గ్రామంలో కెంకెర రోడ్డు ప్రక్కనే గ్రామ ప్రజలకు త్రాగునీటి కోసం వేసిన బోర్ వద్ద ఉన్న కేబుల్ వైర్ ఆదివారం రాత్రి చోరీకి గురి అయినట్లు హేమవతి టిడిపి పంచాయతీ కన్వీనర్ తిప్పజ్జ పేర్కొన్నారు. బసవనపల్లిలో రైతులు దాసరి రవి, ఇంతియాజ్ తిప్పేస్వామి మాధవరెడ్డి నరసింహప్ప తదితర రైతులకు చెందిన వ్యవసాయ బోర్ల వద్ద ఉన్న కేబుల్ వైర్ ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుని వెళ్ళినట్లు వారు తెలిపారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు దాసరి రవి తెలిపారు. రాత్రి వేళలో చోరీకి గురి అవుతున్న బోర్ల కేబుల్ వైర్ల దొంగలపై పోలీసులు గట్టి నిఘ ఏర్పాటు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు ముక్తకంఠంతో కోరుచున్నారు.

# ఘనంగా కాల భైరవ విగ్రహ ప్రతిష్ట...

**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



విగ్రహ ప్రతిష్ట అనంతరం పూజలందుకుంటున్న కాలభైరవుడు

ఘనంగా కాలభైరవ స్వామి విగ్రహ ప్రతిష్ట ను అర్చకులు రఘు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ పట్టణం నుండి శ్రీ కాలభైరవ రాతి విగ్రహాన్ని 30 వేల రూపాయలు కొనుగోలు చేసి విగ్రహాన్ని నియమ నిష్ఠలతో 41 రోజు పాటు గంగలో ఉంచడం జరిగిందని నిర్వాహకులు గోపాల్ రెడ్డి, ఈశ్వరయ్య, తెలిపారు. మాఘ మాసంలో శివునికి అత్యంత ప్రీతికరమైన రోజున సోమవారం పట్టణంలో రేగాటిపల్లి గ్రామానికి వెళ్లే మధ్య మార్గంలో గల శ్రీ కాలభైరవేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టను వేదమంతాల మంగళ వాయిద్యాలు నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలిత గణపతి నవగ్రహ రుద్ర దీక్ష సుదర్శన హోమాలు అర్చకులు నిర్వహించారు. దాతలు భక్తాదులు ప్రత్యక్షంగా పరోక్షంగా రెండు లక్షల రూపాయల వరకు విరాళాలు అందించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. విగ్రహ ప్రతిష్టను వీక్షించడానికి భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకుని తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గోపాల్ రెడ్డి ఈశ్వరతోపాటు శివారెడ్డి శ్రీనివాసులు సాంబ చింత శ్రీనివాస్ తదితర భక్త బృందం పాల్గొన్నారు.

# 26 నుండి హేంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## ముస్తాబవుతున్న హేమావతి

**అమరాపురం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



సిద్ధేశ్వర స్వామి మూలవిరాట్

భారతదేశంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన హేమావతి హేంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 26 నుండి మార్చి 5వ తేదీ వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవదాయశాఖ ఈవో బి. నరసింహా రాజు, ఉత్సవకమిటీ చైర్మన్‌కే. కరేగౌడ్ లుతెలిపారు. ఈనెల26న మహాశివ రాత్రి, 27నభానుపల్లకి ,28న అగ్ని గుండం, మార్చి1 సిడిమాను ఉత్సవం, 2నచిన్న రథోత్సవం,3న బ్రహ్మరథోత్సవం,4న వసంతోత్సవం,5న శ్రీనివాస కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలకు హేమావతి గ్రామం ముస్తాబవుతోంది.



బందోబస్తు గురించి చర్చిస్తున్న ఎస్సై ఇషాక్‌బాషా

బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేసే భక్తులకు అన్ని వసతులను ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీ తరఫున పారిశుద్ధం మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ తిప్పేస్వామి, గ్రామకార్యదర్శి నరేష్‌బాబు తెలిపారు. అదేవిధంగా ఉత్సవాల సందర్భంగా వాహనాల పార్కింగ్ మరియు ఇతర వసతులపై సీనియర్ నాయకులు కుమార్ స్వామి గొల్లమారనపల్లి రామచంద్రప్ప జయకుమార్ శివకుమార్, ఓంకార్ స్వామి, కృష్ణమూర్తి తిమ్మన్న, రామచంద్రప్ప తదితరులు ఏర్పాటు చేస్తున్నారు. స్థానిక ఎస్సై ఇషాక్‌బాషా బందోబస్తుపై ప్రత్యేకదృష్టి సారించారు. హేంజేరు సిద్దేశ్వర స్వామి అన్నదాసోహ సమితి ఆధ్వర్యంలో దాసోహ కేంద్రంనందు విచ్చేసి భక్తులకు ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు హేమావతి అశ్వత్ నారాయణ, సభ్యులు కుమార్ స్వామి తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక కౌంటర్ల ద్వారా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు అశ్వత్ నారాయణ, కుమార్ స్వామిలుతెలిపారు.

# నేటి నుంచి ఆదర్శ పాఠశాల 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

## ఏప్రిల్ 20న ప్రవేశ పరీక్ష

## మార్చి 31 లోపు దరఖాస్తు చేసుకోండి

**కొత్తచెరువు ఫిబ్రవరి 23 ప్రభాత వార్త**

పుట్టపర్తి రూరల్ పరిధిలోని జగరాజు పల్లి లో ఉన్న ఏ.పి. ఆదర్శ పాఠశాల లో 202526 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు నిర్దిష్ట సమయం పరిధిలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 25 మంగళవారం నుంచి మార్చి 31 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు, ఆయన తెలిపారు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20న మోడల్ స్కూల్ జగరాజుపల్లి నందు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష ఫీజు ఓసి, బీసీ విద్యార్థులకు రూ.150, ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు రూ.75 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో ఉంటుందని, విద్యార్థులు www.cse.ap.gov.in లేదా https://apms.apcfss.in వెబ్‌సైట్‌ల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పని చేస్తున్న ఈ పాఠశాలలో ప్రవేశం పొందడానికి మండల పరిధిలోని విద్యార్థిని , విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రవేశాలకు సంబంధించి ఏవైనా సందేహాలున్న, మరిన్ని వివరాలుకి కొరకు సంబంధిత ప్రిన్సిపాల్ మొబైల్ నెంబర్ 967637728 సంప్రదించండి.

# ప్రకృతి సాగులో ఆదర్శ రైతుకు జాతీయ అవార్డు

**మడకశిర టౌన్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త,**



ప్రకృతి వ్యవసాయంలో రజిని జాతీయ అవార్డును అందుకుంటున్న దృశ్యం

ప్రకృతి సేద్యం చేస్తూ వందల మందిని సాగు బాట పట్టించిన మడకశిర మండల పరిధిలోని ఆమిదాల గొంది గ్రామానికి చెందిన మహిళా రైతు రజిని రామాంజనేయులు నాగపూర్ లో జాతీయ అవార్డు వరించింది, సోమవారం డిపిఎం లక్ష్మణ్ నాయక్, ఎం ఎం టి ఎల్ అధికారి రమేష్ ఆమిదాల గొంది గ్రామానికి చెందిన మహిళా రైతు రజిని రామాంజనేయులకు జాతీయ ఉత్తమ రైతు అవార్డు ఆదివారం నాడు నాగాపూర్ లో అందుకున్నారు అని తెలుపుతూ మహిళా రైతు కు అభినందనలు తెలిపారు . రజిని రామాంజినేయులు నాలుగేళ్ళుగా ప్రకృతి వ్యవసాయం పద్ధతి విజయవంతంగా అములు చేస్తూ తమ విన్నుత వ్యవసాయ పద్ధతిని ద్వారా జాతీయ అవార్డు అందుకు న్నారు. ఈ అవార్డు రైతు రంగంలో మార్పు తెచ్చే ప్రయత్నాలకు గమ్యంగా, దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రాముఖ్యతను ప్రతిబింస్తోంది. ఈ అవార్డు యూనిట్ ఇన్చార్జ్ మంజునాథ్. సిబ్బంది. ,రైతులు హర్షం వ్యక్తం చేసారు.

# చీటీల పేరుతో మోసం చేసిన మహిళపై కేసు నమోదు చేయాలి

**గుత్తి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



సిఐ వెంకటేశ్వర్లుకు నారాయణ ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని నూరసింగనవల్లిలో చీటీల పేరుతో ఓ మహిళ దాదాపు 3 కోట్ల రూపాయలు ప్రజలకు మోసి చేసిందని ఆమెపై కేసు నమోదు చేయాలంటూ సోమవారం బాధితులతో కలిసి టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుంవమ్మనారాయణ సిఐ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధితులకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలుగుదేశం పార్టీ, గుమ్మనూరు ఫ్యామిలీ అండగా వుంటుందని తెలిపారు. సిఐ మాట్లాడుతూ చీటీలు నడిపే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలన్నారు. వారి మాటలు నమ్మి చీటీలు వేసి మోసపోవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఎంకె చౌదరి, మండల అధ్యక్షులు బద్రివలి, న్యాయవాది సోమశేఖర్, రమేష్, శ్రీనివాస్‌చౌదరి, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనుల్లో రైతులకు నూర్పిడి కేంద్రాలను ఏర్పాటు చేయండి

## - రైతులు పంటల నూర్పిడిని రోడ్డులో చేస్తుంటారు ఇది చాలా ప్రమాదకరం

**అగళి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

రైతులు తాము పండించిన పంటను నూర్పిడి చేసుకోవడానికి ప్రత్యేకంగా నూర్పిడి కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత 50-60 ఏళ్ల క్రితం రైతులు పండించిన పంటను ప్రత్యేకంగా గ్రామ పొలిమేరలో నూర్పిడి ప్రదేశాన్ని ఏర్పాటు చేసుకునేవారు. ఇప్పుడు కాలం మారింది కావున ఆ నూర్పిడి కేంద్రాలే కానరావడం లేదు. అందుకోసం రైతులు తాము పండించిన మొక్కజొన్న, ఉలవలు, రాగులు, వరి, కంది, లాంటి పంటలను రోడ్లపై వేసుకుని నూర్పిడి చేసుకుని అందులో వచ్చే ధాన్యాలను తీసుకుంటున్నారు. ఇది ఎంతో ప్రమాదకరం. రోడ్లపై వాహనాలు అతివేగంగా వస్తుంటాయి, రైతులు తాము పని చేసుకుంటున్న పనిపైనే ద్యాస ఉంటుంది కానీ వాహనాలు వస్తాయనే ద్యాస ఉండదు. ఇలా రోడ్లపై కంకులను శుభ్రం చేసే సమయంలో ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అదే విధంగా నూర్పిడి కోసం రోడ్లపై విత్తనాల కంకులను వేసినప్పుడు వరి, కందులు, ఉలవలు లాంటివి వేసినప్పుడు ఆ కంకులు కార్ల టైర్లకు, ద్విచక్ర వాహనాల టైర్లకు చుట్టుకుని అవి కాలిన సందర్భాలు ఉ న్నాయి. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని రైతుల కోసం దృష్టిలో ఉంచుకుని ఉపాధిహామీ పథకంలో ప్రతి గ్రామంలో పంట నూర్పిడి కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. కర్ణాటక రాష్ట్రంలో ప్రత్యేకంగా ఆయా గ్రామాల్లో పండించిన పంటను శుభ్రం చేసుకోవడానికి ప్రత్యేక కళ్లాలను నూర్పిడి ప్రదేశాలను ఏర్పాటు చేశారు. ఆ విధంగా రైతులకు ప్రత్యేకంగా ఈ సౌకర్యాన్ని కల్పిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. తరచూ జరిగే ప్రమాదాలు కూడా తగ్గుతాయి. వాహన చోదకులకు, ఎలాంటి ఇబ్బందులు ఉండవు, ఈ దిశగా ప్రభుత్వం,జిల్లా ఉన్నతాధికారులు ఆలోచించాల్సి ఉంది. దీంతోపాటే గ్రామాల్లో ఉన్న పురాతన బావులు, పాఠశాలల ఆవరణాలు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టుపక్కల గుంతలమయంగా ఉంటే వీటిని మూయడానికి ఉపాధిహామీ పథకంలో ప్రత్యేకంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా బావులను మూయడానికి ఉపాధిహామీ పథకంలో మట్టిని తోలే పథకాన్ని ప్రవేశ పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఆద్య కార్యక్రమానికి సహకరించిన వారికి సన్మానం

**రామగిరి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



ఆద్యకార్యక్రమాన్ని విజయవంతంలో పాల్గొన్న వారికి సన్మానం చేస్తున్న ఎస్ఐ

మండలంలోని నసనకోట గ్రామంలో ఈ నెల 20వ తేది నసనకోట మహాత్మా జ్యోతిబా బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఆద్య కార్యక్రమం విజయవంతమైంది. దీంతో ఈ కార్యక్రమ నిర్వహణకు రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతలు ముందుండి నడిపించారు. అయితే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పలువురు సహకరించడంతో వారందరికీ రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్ సోమవారం రామగిరి పోలీస్‌స్టేషన్‌లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం విద్యాశాఖ అధికారులు, సప్లయర్స, ఎంతో సహకరించారన్నారు. అదే విధంగా దాతలు వాటర్ బాటిళ్లు, మజ్జిగ, బిస్కెట్ పాకెట్లు అందించారన్నారు. ఇలాంటి కార్యక్రమానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నిర్వహించడం అభినందనీయమన్నారు. వారందరికీ పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

# రైతులకు పీఎం కిసాన్ నిధులు అందించినందుకు ప్రధానికి కృతజ్ఞతలు

**మడకశిర ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**



ఎస్.చంద్ర శేఖర్

భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం బీహార్ రాష్ట్రము భాగల్పూర్ నుండి వికసిత భారత్ లక్ష్యంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తూ దేశ వ్యాప్తంగా వున్న 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాలలో 2000 రూపాయల 19 వ విడత పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని మడకశిర మండలం లో 2 కోట్ల 44 లక్షలు జమచేసినందులకు కేంద్ర ప్రభుత్వ వార్షిక బడ్జెట్ నందు వ్యవసాయరంగానికి 1లక్ష 70 వేలకోట్లు కేటాయించినందులకు ధన్యవాదములు తెలియచేస్తున్నామని అన్నారు. గత 6 సంవత్సరాలుగా దేశ రైతాంగానికి అండ దండలు అందిస్తూ రైతుల ఖాతాలకు ఇప్పటివరకు దాదాపు 3 లక్షల 50 వేలకోట్ల వరకు జమచేశారని పారిశ్రామిక ఉపాధి రంగాలకు చేయూతను అందిస్తూనే దేశంలో ప్రధాన రంగమైనా వ్యవసాయ రంగాన్నీ మరువకుండా వారికి అనుకూలమైన యూరియాపై రాయితీనివ్వడం సహకారరంగంలో వ్యవసాయం చేయాలనే ఉద్దేశంలో ఎఫ్ పిఒ ద్వారా వారికీ ఆర్థిక సహకారం అందిస్తు నవీన పద్ధతులలో వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకువెళ్లడం వారి ఉత్పత్తులను సత్వరం మార్కెట్ చేసుకోటానికి దేశ వ్యాప్తంగా జాతీయ రహదారులను అభివృద్ధి చేయటం మొదలగు కార్యక్రమాలు చేపట్టినందులకు వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నామని బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ అన్నారు.

# కేజీబీవీ పాఠశాలలో ఘనంగా సరస్వతీ పూజ వేడుకలు

**అమరాపురం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



కేజీబీవీలో సరస్వతి పూజ దృశ్యం

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల యందు పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినులు సోమవారం ఘనంగా ప్రిన్సిపాల్ శోభారాణి ఆధ్వర్యంలో సరస్వతీ దేవి పూజా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమం నందు కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయ బృందం లతశ్రీ, జానకి,సుజాత,పుష్పలత,నాగవేణిలు పాల్గొన్నారు. విద్యార్థినులపట్ల సరస్వతీమాత ఆశీస్సులుఉండాలని పరీక్షలను బాగావ్రాసి మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచిగుర్తింపు తీసుకురా వాలని ప్రిన్సిపాల్ శోభారాణి మరియు ఉపాధ్యాయ బృందం ఆశీస్సులు అందించారు.

# నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో CCTV Installation మరియు సాఫ్ట్ స్కిల్స్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**బుక్కపట్నం ఫిబ్రవరి24 ప్రభావతవార్త**

ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సీడ్ యాప్ సంయుక్తంగా CCTV Installation కోర్సులు ప్రారంభిస్తున్నట్లు శ్రీశ్రీశ్రీ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల బుక్కపట్నం స్కిల్ హబ్ లో ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ మక్బుల్ హుస్సేన్ మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరి కృష్ణ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. .Iగి. ఇంటర్ ,డిగ్రీ ,పాస్ లేదా ఫెయిల్ ఆ పైన చదివిన వారు ఈ కోర్సులను నేర్చుకోవడానికి అర్హులు. ఆసక్తి ఉన్న యువతి యువకులు తమ ఆధార్ లింక్ కలిగినా మొబైల్ నెంబర్ కలిగి ఉండాలి. కోర్సు వ్యవధి 3 నెలలు ఉంటుందని శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కూడా కలగజేస్తామన్నారు. ఆసక్తి కలవారు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ ను 7981541994సంప్రదించాలని కోరారు.

# ఆధిపత్య పోరుతో నివురుగప్పిన నిప్పులా లత్తవరం..!

## -సర్పంచ్ చేపట్టిన పనులు అడ్డుకున్న టీడీపీ వర్గీయులు, మండల పరిషత్‌వద్ద ఆందోళన

## -తన విధులను, పనులను ఉద్దేశపూర్వకంగా అడ్డుకొంటున్నారని వాపోయిన సర్పంచ్



సర్పంచ్ పాలడుగు వంశీ ఆధ్వర్యంలో జరుగుతున్న డ్రైనేజీ శుభ్రం పనులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య ఆధిపత్య పోరుతో మండల పరిధిలోని లత్తవరం గ్రామంలో పరిస్థితి నివురుగప్పిన నిప్పులా తయారైంది. గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు పాలడుగు వంశీ సర్పంచుగా ఉన్నారు. సోమవారం సర్పంచ్ గ్రామ సచివాలయంను సందర్శించి గ్రామంలో ప్రధాన



మండల పరిషత్ కార్యాలయంవద్ద ఆందోళన చేస్తున్న లత్తవరం గ్రామ మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప అనుచరులు

రోడ్డులోని మురుగునీటిని జేసీబీతో శుభ్రం చేయించేందుకు ఉప క్రమించారు. దీంతో విషయం తెలుసుకున్న టీడీపీ వర్గీయులు మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప నాయకత్వంలో ఆ పనులను అడ్డుకున్నారు. దాదాపు రెండేళ్ళుగా గ్రామ ప్రజలకు అందుబాటులోలేని సర్పంచ్ ఉన్నఫలంగా హడావుడి చేస్తే చూస్తూ ఊరుకోమని శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నమవుతాయని తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ జనార్ధననాయుడు సిబ్బందితో గ్రామానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాలడుగు వంశీ విలేఖరులతో మాట్లాడుతూ సర్పంచుగా తాను తన బాధ్యతలను నిర్వహిస్తుంటే టీడీపీ వారు ఉద్దేశపూర్వకంగా అడ్డుకొంటున్నారన్నారు. పనులు చేయకుంటే చేయలేదని పిర్యాదు చేస్తారని, చేస్తే బిల్లులు చేయవద్దని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని సర ్పంచుకు గ్రామంలోకి వచ్చే అధికారం ఉండదా అని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప విలేఖరులతో మాట్లాడుతూ సర్పంచ్ గత రెండేళ్ళుగా ప్రజలకు అందుబాటులోలేక గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడ్డాయన్నారు. గ్రామానికి స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలని ఇదివరకే తాము డీపీఓకు కోరిన క్రమంలో జిల్లా అధికారులు విచారణకు అధికారులు వస్తారన్న ఉద్దేశంతో సర్పంచ్ ఉన్నఫలంగా గ్రామానికి వచ్చి హంగామా చేస్తున్నారని వాపోయారు. ఆయన పనులు చేసినా బిల్లులు చేస్తే ఊరుకోమని తేల్చి చెప్పారు. ఈ క్రమంలో బోదపాటి గోవిందప్ప నాయకత్వంలో టీడీపీ వర్గీయులు మండల పరిషత్ కార్యాలయం చేరుకొని కొద్దిసేపు ఆందోళన నిర్వహించారు.

# రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లు తొలగింపు

**కనగానపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



జెసిబితో కంపచెట్లు తొలగిస్తున్న దృశ్యం.

మండల కేంద్రంలోని శ్రీ అతకల్ల పట్నం మల్లేశ్వర స్వామి కి వెళ్లే నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న రహదారి ఇరువైపులా ఉన్న కంప చెట్లను ఆలయ కమిటీ, భక్తుల ఆధ్వర్యంలో జెసిబి తో కంపచెట్లను తొలగించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ మహాశివరాత్రి కి భక్తుల సౌకర్యం కోసం రహదారి లో ఉన్న కంపచెట్లు తొలగించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పూజారి మాలగొండ శంకరయ్య, గౌడ్ మహేష్, నర్సంపల్లి ఆదినారాయణ, భక్తులు పాల్గొన్నారు.

# వీరశైవ ధర్మాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత

## -గవిమఠం ఉత్తరాధికారి కరిబసవరాజేంద్రస్వామి



వీరశైవ సంక్షేమ సమాజం సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఉత్తరాధికారి కరిబసవరాజేంద్రస్వామి

**ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

వీరశైవ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత వీరశైవులందరిపై ఉందని గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి డాక్టర్‌కరిబసవరాజేంద్రస్వామి అన్నారు. పట్టణంలోని వీరశైవ కళ్యాణ మండపంలో వీరశైవ సమాజం సర్వసభ్య సమావేశం సంఘం అధ్యక్షులు పాటిల్ నాగన్నగౌడ్ అధ్యక్షతన జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్రస్వామి మాట్లాడుతూ అన్నిధర్మాల్లోకెల్లా వీరశైవ ధర్మంఎంతో విశిష్టమైన, ఆచరణ యోగ్యమైనదని ఈ ధర్మాన్ని కాపాడుకునేందుకు అందరూ కృషిచేయాలన్నారు. చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో వీరశైవులందరూపాల్గొని కార్యక్రమాలు విజయవంతంఅయ్యేలా చూడాలన్నారు. నియోజకవర్గ వీరశైవ సంక్షేమసంఘం కార్యదర్శి పాటిల్ నిరంజన్‌గౌడ్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి ప్రతిఒక్కరూ సహకరించి గ్రామ, మండల కమిటీలను ఏర్పాటు చేయడానికి సంఘం పెద్దలందరూ కృషి చేయాలన్నారు. వీరశైవ కళ్యాణ మండపం నూతన కమిటీను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం మాజీ బాధ్యులు పాల్తూరు శంకర్, వెలిగొండ అంగడి శంకరప్ప, సుధాకర్‌రెడ్డి, నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# 28న మేజర్ గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం

## -పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్

**ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం ఈనెల 28వ తేదీన శుక్రవారం ఉదయం 11 గంటలకు సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షత జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్ తెలిపారు. సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. సమావేశానికి వార్డు సభ్యులందరూ హాజరుకావాలని కోరారు.

# కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి

**సిపిఐ నాయకులు మెండెం బాలరాజు బాలగొండ మల్లికార్జున డిమాండ్**

**కనగానపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



తహసిల్దార్ జీవి ప్రసాద్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఐ నాయకులు

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నందు సోమవారం తహసిల్దార్ జీవి ప్రసాద్ కు సిపిఐ మండల కార్యదర్శి, సహాయ కార్యదర్శిలు, మెండెం బాలరాజు, బాలగొండ మల్లికార్జున వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా చాలామందికి రేషన్ కార్డు ప్రభుత్వం మంజూరు చేయక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు చాలా అవసరమని అలాగే విద్యార్థులకు రేషన్ కార్డు ఆదాయం తో ఫీజు రియంబర్స్మెంట్ వర్తించబడుతోందని అలాగే కొత్త ఇల్లు మంజూరు కొరకు రేషన్ కార్డు ప్రామాణికమని ప్రభుత్వం రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమం చేయకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కొత్త రేషన్ కార్డులు అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గవ్వల ప్రసాద్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు సిద్ధంకండి

**అగళి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

అగళి ఆదర్శ పాఠశాల కాలేజీలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు మార్చి 1 నుంచి మార్చి 18వ తేది వరకు నిర్వహిస్తారని, ప్రిన్సిపాల్ జాఫర్ డిపార్ట్మెంటల్ అధికారి మంజునాథ్ తెలిపారు. ఇందుకు విద్యార్థులు సన్నద్ధం అవ్వాలని తెలిపారు. మొత్తం 297 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉంది. అగళి ఆదర్శ కాలేజీతోపాటు ప్రమీళమ్మ కెజిఎ గుప్తా కాలేజీ అగళి, కస్తూర్బా రొళ్ల, కస్తూర్బా అగళి సంబంధిత విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని తెలిపారు. పరీక్ష సమయం ఉదయం 9 నుంచి మొదలవుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు ఆలస్యంగా వస్తే అనుమతించమని తెలిపారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించబడుతాయి. 144 సెక్షన్ అమలులో ఉంటుందని చీఫ్ సూపరింటెండెంట్ జాఫర్ తెలిపారు.

# పిఎం కిసాన్ నిధులు విడుదల



పిఎం కిసాన్ నిధుల విడుదలను వీక్షిస్తున్న రైతులు, ప్రజలు

**అగళి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

19వ విడత పిఎం కిసాన్ నిధులను ప్రధానమంత్రి నరేంద్రమోదీ బీహార్ రాష్ట్రం బగల్పూర్ నుంచి రైతులకు 2వేల చొప్పున విడుదల చేయడం జరిగింది. పిఎం కిసాన్ ఇకెవైసి చేసుకున్న రైతులందరికీ వారి ఖాతాల్లో జమా అవుతుందని మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ వ్యవసాయ శాఖ సిబ్బంది సాయి, చంద్ర, వెంకటేష్ తదితరులు తెలిపారు. 11 రైతు సేవాకేంద్రాలలో 19వ విడత పిఎం కిసాన్ సమ్మాన్ నిధుల విడుదలను రైతుసేవా కేంద్రం అధికారులు తమ కార్యాలయాల్లో రైతులతో కలిసి టివిలో వీక్షించారు. దీనికి తగిన ఏర్పాట్లను చేశారు. ఇకెవైసి చేసుకోని రైతులు ఆయా రైతు సేవా కేంద్రాలకు వెళ్లి ఇకెవైసి చేసుకోవాలని ఏఓ తెలిపారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**రామగిరి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన రామగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మార్చి 1వ తేది నుంచి నిర్వహించే ఇంటర్ పరీక్షల కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్టు సత్యనారాయణయాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాలలో ప్రభుత్వ కళాశాల విద్యార్థులతో పాటు మోడల్ స్కూల్, కేజీబివి పాఠశాలల నుంచి మొదటి సంవత్సరం 247 మంది, రెండవ సంవత్సరం 126 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు.

# గ్రీవెన్స్‌లో ఎమ్మార్వోకి వినతి పత్రం అందించిన పాత్రికేయులు

**బుక్కపట్నం ఫిబ్రవరి24 ప్రభాతవార్త**



వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలం మంజూరు చేయండి

బుక్కపట్నం పరిధిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులో సోమవారం ఎమ్మార్వో కార్యాలయంలో గ్రీవెన్స్ సందర్భంగా ఎమ్మార్వోకు బుక్కపట్నం మండలం పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అందరూ కలిసి వినతి పత్రం అందజేశారు. పాత్రికేయులు మాట్లాడుతూ మండలంలో కొంతమంది పాత్రికేయులకు ఇళ్ల స్థలం మంజూరు చేశారని వారి మాదిరే వర్కింగ్ జర్నలిస్టులైన మాకు ఇళ్ల స్థలం మంజూరు చేయాలని ఎమ్మార్వో షఘుద్దీన్ కోరారు ఈ కార్యక్రమంలో మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు జీవన్ గణేష్, చింతకాయల సాయికుమార్, నాగరాజు గొర్ల రవికుమార్ రాజేష్, నరసింహ, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# అగ్నికి ఆహుతైన డ్రిప్ పరికరాలు

**రైతుకు 50 వేల రూపాయలు నష్టం**

**గుడిబండ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



అగ్నికి ఆహుతైన డ్రిప్ పరికరాలు

మండల పరిధిలోని జమ్మల బండ గ్రామానికి చెందిన డి మంజునాథ్ పొలంలో ఆగంతకులు పెట్టిన అగ్నికి డ్రిప్ పరికరాలు ఆహుతయ్యాయి. ఈ సందర్భంగా మంజునాథ్ మాట్లాడుతూ ఆగంతకులు పెట్టిన అగ్నికి మా పొలంలోని డ్రిప్ పరికరాలు, పైపులు కాలిపోయాయని దాదాపు 50 వేల రూపాయలు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం చొరవ తీసుకుని ఆర్థికంగా నష్టపోయిన తమను ఆదుకోవాలని కోరారు.

# ఓపెన్ స్కూల్ ఇంటర్ ప్రశ్న పత్రాలు సెంటర్లకు పంపిణీ

**కొత్తచెరువు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

ఓపెన్ స్కూల్ , ఇంటర్ ప్రశ్న పత్రాలు సత్య సాయి జిల్లాకి ఆదివారం చేరుకున్నాయి మార్చి 17 నుంచి ఓపెన్ స్కూల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి ఈ క్రమంలో విజయవాడ నుంచి ప్రత్యేక వాహనంలో పోలీసు బందోబస్తు మధ్య ప్రశ్న పత్రాలు డీఈఓ కార్యాలని కి చేరాయి అక్కడ నుంచి కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్ట్రాంగ్ రూమ్ నందు భద్రపరిచారు అయితే సోమవారం ప్రశ్నపత్రాలను ప్రత్యేక వాహనంలో జిల్లాలోని ఏడు సెంటర్లకు పంపిణీ చేయడం జరిగిందని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ లాజర్ తెలిపారు.

# ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ

**అగళి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



చెత్తను సేకరిస్తున్న దృశ్యం

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇంటింటికీ వెళ్లి గ్రీన్ అంబాసిడర్లు చెత్తను సేకరిస్తున్నారు. గత వారం రోజులుగా తడి, పొడి చెత్తను సేకరించి విడివిడిగా సంపద కేంద్రానికి తరలిస్తున్నారు. రోడ్డు పక్కన, రోడ్డుపైన ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేయకుండా ఇళ్ల వద్దకే వెళ్లి క్లాప్ మిత్రలు చెత్తను సేకరిస్తున్నారు. ఇది చాలా ఉత్తమమైన మార్గమని ఈఓఆర్డి పద్మ, సర్పంచు లక్ష్మమ్మ, కార్యదర్శి రంగనాథ్ అన్నారు. చెత్తను తడి, పొడిగా వేరుచేసి సంపద తయారీ కేంద్రానికి వేస్తే వీధులు శుభ్రంగా ఉండటంతోపాటు అక్కడ సంపద కూడా ఉత్పత్తి అవుతుంది. దీనిని పంచాయితీ ప్రజలు గమనించి చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా గ్రీన్ అంబాసిడర్లకు అందిస్తే మీరు ఎంతో మేలు చేసిన వారు అవుతారు. వీధులను అపరిశుభ్రంగా, దుర్గంధ భరితంగా ఉండకుండా పరిశుభ్రంగా తయారు చేసుకుంటే రోగాలు దరి చేరవు. ఆరోగ్యం ఒకపక్క, సంపద ఒకపక్క, వీధులను శుభ్రంగా ఉంచుకోవడం మరోపక్క దీని వల్ల ఉపయోగం ఉంటుంది కావున, దీనికి పంచాయితీ ప్రజలు సహకరించాలని తెలిపారు. ప్రత్యేక కార్యక్రమాన్ని పంచాయితీరాజ్ శాఖ వారు ప్రవేశ పెట్టారు.

# పెను ప్రమాదంను రక్షించిన ఫైర్ సిబ్బంది



మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది దృశ్యం

**కొత్తచెరువు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

మండల పరిధిలోని తిప్పాపట్లపల్లి గ్రామ సమీపంలో సోమవారం మధ్యాహ్నం సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ముళ్ళ పొదలు, ఎండు గడ్డికి నిప్పు పెట్టడంతో మంటలు పెరిగిపోవడంతో గ్రామస్తులు ఫైర్ సిబ్బందికి సమాచా రం అందించడంతో హుటా హుటేనా ఫైర్ ఇంజన్ సిబ్బంది వచ్చి మంటలని ఆర్పి వేయడం జరిగింది మరికొంత ఆలస్యం జరిగి ఉంటే సమీపంలోని పంటపొలాలకి మంటలు వ్యాపించేవని గ్రామస్తులు వాపోయారు మంటలు ఆర్పడంతో పెను ప్రమాదం తగ్గిందని గ్రామస్తులు తెలిపారు ఫైర్ సిబ్బంది చాంద్ భాషా హెడ్ కానిస్టేబుల్, సుబ్బాచారి రామంజి తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణత

**-వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా, ఎంఈవో ఎర్రిస్వామి**

**-విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, జామెంట్రీ బాక్సుల పంపిణీ**




10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, జామెంట్రీ బాక్సులు పంపిణీ చేసిన సర్పంచ్ మోనాలిసా, ఎంఈవో ఎర్రిస్వామి తదితరులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతారని వజ్రకరూరు సర్పంచ్‌మోనాలిసా, మండల విద్యాధికారి ఎర్రిస్వామి అన్నారు. వజ్రకరూరులోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వజ్రకరూరులోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1993-94లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మెన్ ఇదాయతుల్లా అధ్యక్షతన జరిగిన ఎగ్జామ్ ప్యాడ్స్, జామెంట్రీ బాక్సుల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్, ఎంఈఓ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని అభినందించారు. విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులై మండలాన్ని అగ్రస్థానంలో నిలుపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు బెంజిమన్, మల్లికార్జున, పట్టా ఖాజాపీరా, పూర్వ విద్యార్థులు రమేష్‌కాంత్, మన్యం అనీల్, సుకన్య, రామాంజినేయులు, ఎర్రిస్వామి, ధర్మరాజు, రంగస్వామి, హరినాధ్, మాజీ ఎంపీటీసీ రామాంజినేయులు, శ్రీనివాసులు, ఐకేపీ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు బసవన్నగౌడ్, భారతి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యాసంస్థల వంతుపాడుతున్న ఎంఈఓను సస్పెండ్ చేయాలి

**-పీజీఆర్ఎస్‌లో తహశీల్దార్‌కు వినతిపత్రం అందించిన ఎస్ఎఫ్ఐ**



తహశీల్దార్ మహబూబ్ బాషాకు వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకుండా వారికి వంతు పాడుతున్న ఎంఈఓ ఈశ్వరప్పను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు నందు డిమాండ్ చేశారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో (పీజీఆర్ఎస్) ఆయన స్థానిక నాయకులతో కలిసి తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నందు మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్ బస్సులు పరిమితికి మించి విద్యార్థులతో నిత్యం రాకపోకలు సాగిస్తున్నా, క్లీనర్లు కూడా ఉండటంలేదని ఆధారాలతోపాటు ఎంఈఓకు పిర్యాదు చేస్తే చర్యలు తీసుకోకుండా ఆయా పాఠశాలల యాజమాన్యాలతో లాలూచీ పడుతున్నారని ఆరోపించారు. ఆయన ప్రైవేటు పాఠశాలలను తనిఖీలు కూడా చేయడం లేదని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అనేకమార్లు జిల్లా విద్యాధికారికు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడిచే ప్రైవేటు విద్యాసంస్థలను సీజ్ చేస్తామని జిల్లా విద్యాకారులు ప్రకటనలు గుప్పిస్తున్నారుతప్ప క్షేత్రస్థాయిలో మాత్రం చర్యలు శూన్యమన్నారు. ఇప్పటికైనా స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తరుణ్, నాయకులు శివ, వంశీ, సూరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇరుముడి కార్యక్రమం

**గుత్తి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలోని శ్రీనగరేశ్వర ఆలయం, శ్రీకాశీవిశ్వేశ్వర ఆలయంలో శివమాల భక్తులు సోమవారం ఇరుముడి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి శ్రీకాశీవిశ్వేశ్వర ఆలయంలో స్వామివారి కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లో గేట్స్ విద్యార్థుల ప్రతిభ

**గుత్తి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



అభినందిస్తున్న దృశ్యం

హైదరాబాద్ మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో "ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లర్నింగ్ ఫర్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్" అనే కాన్ఫరెన్స్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వున్న సాంకేతిక విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని 450 పేపర్ల ప్రజంటేషన్ చేశారు. ఇందులో గేట్స్ కళాశాలలో నాల్గవ సంవత్సరం ఇసిఇ చదువుతున్న విద్యార్థులు అరవిందకుమార్, గణేష్‌రెడ్డి ప్రజెంట్ చేసిన "ఐఓటి బెస్ట్ స్మార్ట్ హెల్మెంట్ ఫర్ బైక్ టాక్సీ రైడర్స్" అనే పేపర్‌కు ఉత్తమ అవార్డును ఈవెంట్ కో ఆర్డినేటర్లు బహూకరించారు. సోమవారం గేట్స్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరెక్టర్ శ్రీవాణి, ఎండి రఘునాథరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఈసి హెచ్ఓడి డాక్టర్ ప్రవీణ్ అభినందించారు.

# క్రషర్‌లో పడి వ్యక్తి మృతి

**గుత్తి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



మృతి చెందిన సురేంద్ర (ఫైల్‌ఫోటో)

గుత్తి మండలం జక్కలచెరువు గ్రామ సమీపంలోని ఓ క్రషర్ యూనిట్‌లో రాళ్లు పడి సురేంద్ర అనే వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తొండపాడు గ్రామానికి చెందిన సురేంద్ర జక్కలచెరువు గ్రామ సమీపంలోని ఒక క్రషర్ యూనిట్‌లో ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం విధి నిర్వహణలో వుండగా మిషన్‌కు రాళ్లు అడ్డు పడడంతో వాటిని తొలగించే నేపథ్యంలో ఒక్కసారిగా రాళ్లు మీద పడ్డాయి. దీంతో సురేంద్ర అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# అంబేద్కర్ గురుకుల ప్రవేశ పరీక్ష బాగా రాయండి

**-మాదిరి ప్రశ్నాపత్రాల పుస్తకాల పంపిణీలో సర్పంచ్ మల్లెల జగదీష్**

**ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



విద్యార్థులకు గైడ్స్ పంపిణీ చేస్తున్న సర్పంచ్ మల్లెల జగదీష్

బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో 5వ తరగతి లో ప్రవేశానికి నిర్వహించే అర్హత పరీక్షను బాగా రాసి సీట్లు సాధించాలని సర్పంచ్ మల్లెల జగదీష్ సూచించారు. వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలోని ఆర్డీటీ పాఠశాల విద్యార్థులకు మాదిరి ప్రశ్నాపత్రాల పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లెల జగదీష్ మాట్లాడుతూ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని ప్రవేశ పరీక్షను బాగా రాయాలని గ్రామంలో ఎక్కువ మంది సీట్లు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, వెల్ఫేర్ అసిస్టెంట్ నరేష్, ఆర్డీటీ ఉపాధ్యాయులు దాసరి బుగ్గయ్య, సాకే సోమశేఖర్ పాల్గొన్నారు.

# అంగనవాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమం

**కనగానపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ట్రైనర్లు

మండల కేంద్రం లోని మోడల్ స్కూల్ నందు సోమవారం జ్ఞాన జ్యోతి ట్రైనింగ్ పి పి 1, పి పి 2 కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారుల కు ఆటలు పాటలతో కూడిన సులభతరమైన బోధన కోసమే అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం చేపట్టినట్లు సమగ్ర శిక్ష జిల్లా అదనపు పథక సమన్వయకర్త ప్రొఫెసర్ దేవరాజ్ అన్నారు. ఆరు రోజులు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో భాగంగా అన్ని అభివృద్ధి ల గురించి ప్రీస్కూల్ సంసిద్ధత గురించి వారికి తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు అరుణమ్మ ,శ్రీదేవి ,ఐసిడిఎస్ సూపర్వైజర్లు ప్రశాంతి, వాణి శిక్షణ టీచర్లు చింతా గోవిందరెడ్డి, విజయ్, పుల్లప్ప, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

**- జడ్పిటిసి, తెలుగుదేశం నాయకులు మృతి**

**- తక్షణంగా రూ.4వేలు ఆర్థిక సాయం**



మృతునికి నివాళులు అర్పిస్తున్న జడ్పిటిసి

**అగళి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అగళికి చెందిన అంజినమ్మకుమారుడు మూర్తి మతిస్థిమితం లేక తిరిగేవాడు. దీనికితోడు అనారోగ్యం జత కావడంతో మూర్తి మృతి చెందాడు. మతిస్థిమితం లేని వ్యక్తి మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న జడ్పిటిసి ఉమేష్, తెలుగుదేశం నాయకులు కెంచు యాదవ్, రాజేగౌడ, టి.పుడిరాజన్న, రామకృష్ణ, రాజ్‌గోపాల్, పంచాయితీ కార్యదర్శి రంగనాథ్, శంకర్, శివన్న, చిక్కన్న, మంజునాథ్, అంగన్‌వాడీ టీచర్ సావిత్రమ్మ తదితరులు నివాళులు అర్పించడంతో పాటు తక్షణ సహాయం కింద అతని అంత్యక్రియలు రూ.4వేలను వితరణచేశారు. గతనాలుగైదు సంవత్సరాలుగా ఊరిలో మతిస్థిమితంలేకుండా తిరిగేవాడు. ఉన్నఫలంగా మృతి చెందడంతో జడ్పిటిసి ఉమేష్‌తోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామస్తులు అతనికి నివాళులు అర్పించారు.

# మార్చి 1వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు

**-ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రెండు పరీక్షా కేంద్రాలు**

**-పరీక్షా కేంద్రాల్లో ప్రతిగదికి సీసీ కెమెరాలు ఏర్పాటు**

**-విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి**

**-ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.మమత**

**ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



విలేఖరులతో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.మమత

మార్చి 1వ తేదీ నుండి ఇంటర్ మోదటి సంవత్సరం, 3వ తేదీ నుండి ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమవుతాయని ఇందుకోసం పట్టణంలోని రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.మమత తెలిపారు. సోమవారం ఆమె స్థానిక విలేఖరులతో మాట్లాడారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాన్నం 12 గంటల వరకు జరుగుతాయని విద్యార్థులు అరగంట ముందే హాల్ టికెట్లతో పరీక్షా కేంద్రాలకు చేరుకొని పరీక్షలను ప్రశాంతంగా రాయాలని సూచించారు. పాత ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో అత్యధికంగా 438 మంది ఫిజిక్స్/ఎకనామిక్స్ మోదటి సంవత్సరం పరీక్ష రోజు రాయనున్నారని, బాలికల జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో అత్యధికంగా మోదటి సంవత్సరం గణితం ఎ పరీక్ష రోజు 441 మంది రాయాల్సి ఉందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రానికి ఎకనామిక్స్ అధ్యాపకులు ప్రసాద్, బాలికల జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రానికి కణేకల్లు కళాశాల రసాయనశాస్త్రం అధ్యాపకులు రమేష్‌లను చీఫ్‌లుగా నియమించడం జరిగిందన్నారు. రెండు పరీక్షా కేంద్రాల్లోని ప్రతి గదికు సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని ఇంటర్ బోర్డు విజయవాడకు ఆన్‌లైన్ స్ట్రీమింగ్‌ను అనుసంధానం చేయడం జరిగిందన్నారు. ప్రతి గదిలోనూ ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు, సురక్షితమైన మంచినీటి సదుపాయం కల్పించడం జరిగిందని విద్యార్థులెవరైనా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. పట్టణంలోని రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతోపాటు మహాత్మా కళాశాల, గురుకుల పాఠశాల, ఆదర్శ పాఠశాల, కేజీబీవీల విద్యార్థులు ఇక్కడే రాయాల్సి ఉంటుందని ప్రిన్సిపాల్ ఎన్.మమత వివరించారు.

# ప్రభుత్వాసుపత్రిలో లోకోమోటివ్ డిజేబుల్ పించన్ల వెరిఫికేషన్

**-అర్హత పరీక్షలు నిర్వహించిన ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ లక్ష్మీరామ్**

**ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



పించన్‌దారుల ధృవీకరణ పత్రాలను పరిశీలిస్తున్న దృశ్యం

ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో సోమవారం లోకో మోటివ్ డిజేబుల్ ఫించన్ల వెరిఫికేషన్ నిర్వహించారు. తొలిరోజు మండలంలోని బూదగవి, ఆమిద్యాల గ్రామాల నుండి వచ్చిన 50 మంది పింఛన్ లబ్దిదారుల సర్టిఫికేట్లు, వారి అంగ వైకల్యం అర్హతలను కదిరి ఏరియా ఆసుపత్రి నుండి వచ్చిన ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ లక్ష్మీరామ్ పరిశీలించారు. మండలంలో మొత్తం 300 వరకు లోకో మోటివ్ డిజేబుల్ పింఛన్లు ఉన్నాయని అధికారుల ద్వారా తెలియగా తొలిరోజుబూదగవిలోని 14, ఆమిద్యాలలోని 36 పింఛన్ లబ్దిదారుల ధ్రువపత్రాలు, అంగవైకల్యాన్ని తనిఖీ చేసినట్లు తెలిసింది. పింఛన్ల వెరిఫికేషన్ ఈనెల 25, 27, మార్చి 4, 5, 6 తేదీల్లోనూ కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో ఆయా సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# నాటుసారా తాగడంవల్ల ఎన్నో అనర్థాలు, దుష్ప్రభావాలు

**-షేక్షానుపల్లిలో నిర్వహించిన నవోదయం కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ ఆర్.రవిచంద్ర**

**ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



షేక్షానుపల్లిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఆర్.రవిచంద్ర



గ్రామస్థులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీఐ సిబ్బంది

నాటుసారా తాగడంవల్ల ఎన్నో అనర్థాలు, దుష్ప్రభావాలను ఎదుర్కోవాల్సి వస్తుందని సారాకు దూరమై ఆరోగ్యవంతంగా జీవించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఉరవకొండ సీఐ ఆర్.రవిచంద్ర సూచించారు. నాటుసారా నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'నవోదయం 2.0'పై మండల పరిధిలోని షేక్షానుపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం సర్పంచ్ లింగన్న అధ్యక్షతన గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఆర్.రవిచంద్ర మాట్లాడుతూ నాటుసారా నిర్మూలనకు రెవెన్యూ, పోలీస్, గ్రామ పెద్దలు, యువత, మహిళల సహకారంతో కృషి చేస్తున్నామన్నారు. నాటుసారాను తయారు చేసినా, విక్రయించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొంటున్నామని పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు. గ్రామంలో ఎవరైనా నాటుసారా తయారు చేసినా, అలాంటి వారికి బెల్లం సరఫరా చేసినా సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. సర్పంచ్ లింగన్న, వీఆర్‌వో ఉలిగప్ప మాట్లాడుతూ సారాను పూర్తిగా వదిలేసి ఆరోగ్యంగా ఉంటూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నవోదయం పోస్టర్లను గ్రామస్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ వీరాస్వామి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధార్ కేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలి

**-చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్**

**ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



ఆధార్ కేంద్రంను ప్రారంభించి పరిశీలిస్తున్న సర్పంచ్ మల్లెల జగదీష్

ఆధార్ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మల్లెల జగదీష్ కోరారు. వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలోని గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించి అక్కడ అందించే సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లెల జగదీష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇక్కడ ఆధార్ కేంద్రం ఏర్పాటైందని విద్యార్థులు ఆధార్ కార్డుల్లోని తప్పులుగా ఉన్న పుట్టిన తేదీలు, పేర్లు, చిరునామాలును సరిచేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, చంద్రకళ, డిజిటల్ అసిస్టెంట్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

25-2pg10.qxd:25-2pg10.qxd 25/02/25 10:32 PM Page 1



## ఛాంపియన్‌షిప్ సాధించిన ఆంద్రీవా



**న్యూఢిల్లీ:** రష్యన్ టీనేజర్ మిర్రా ఆంద్రీవా తన కెరీర్‌లో అతిపెద్ద విజయాన్ని సాధించింది. ఈ టోర్నీలో హేమాహేమీ క్రీడాకారిణులను ఓడించిన ఆంద్రీవా తాజా ర్యాంకింగ్స్‌లో టాప్10లోకి ప్రవేశించింది. క్లారా టౌసన్‌ను76 (1), 61 తేడాతో ఓడించి దుబాయ్ ఛాంపియన్‌షిప్‌లను గెలుచుకుంది. ఈ విజయం ఆంద్రీవాను డబ్ల్యూటీఏ ర్యాంకింగ్స్‌లో టాప్ 10లోకి చేర్చింది. 2007లో నికోల్ వైడిసోవా తర్వాత ఈ ఘనత సాధించిన మొదటి 17 ఏళ్ల అమ్మాయిగా ఆమె నిలిచింది. కాగా 2023 వింబుల్డన్ ఛాంపియన్ మార్కెటా వొండ్రౌసోవా, ఐదుసార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ ఇగా స్వియాటెక్, 2022 వింబుల్డన్ ఛాంపియన్ ఎలెనా రైబాకినాపై విజయాలు సాధించిన ఆంద్రీవాకు ఇది అసాధారణమైన సంఘటనగా చరిత్రలో నిలిచింది. తద్వారా, 2004 డబ్ల్యూటీఏ ఫైనల్స్‌లో షరపోవా తర్వాత ఒకే ఈవెంట్‌లో ముగ్గురు ప్రధాన ఛాంపియన్‌లను ఓడించిన అతి పిన్న వయస్కురాలిగా ఆమె నిలిచింది. డబ్ల్యూటీఏ 1000 ఈవెంట్‌లో ఫైనల్‌కు చేరుకున్న అతి పిన్న వయస్కురాలిగా కూడా ఆమె చరిత్ర సృష్టించింది. గత సంవత్సరం రొమేనియాలో జరిగిన ఇయాసి ఓపెన్‌లో ఆంద్రీవా గెలిచిన ఏకైక టైటిల్ ఇది.

## సిడ్నీ క్లాసిక్ స్క్వాష్ ఛాలెంజర్‌లో.. విజేతగా భారత్ స్క్వాష్ స్టార్ సౌరవ్

**న్యూఢిల్లీ:** భారత స్క్వాష్ స్టార్ సౌరవ్ ఘోషాల్ తన పునరాగమనాన్ని ఘనంగా చాటుకున్నాడు. గత ఏడాది ఏప్రిల్లో ఆట నుంచి వీడ్కోలు తీసుకున్న సౌరవ్ ఈ ఏడాది మళ్లీరాకెట్ పట్టాడు.ఆస్ట్రేలియాలో ముగిసిన ఆక్టేన్ ఓపెన్ సిడ్నీ క్లాసిక్ స్క్వాష్ చాలెంజర్ టోర్నీలో సౌరవ్ విజేతగానిలిచాడు. ఫైనల్లో ప్రపంచమాజీ పదో ర్యాంకర్ సౌరవ్11-2,11-6,11-2తోఈజిప్ట్‌దేశానికి చెందిన అబ్దుల్ రెహమాన్ నాసర్‌పై గెలుపొందాడు. ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్‌లో కలిపి మొత్తం12 పతకాలు సాధించినసౌరవ్, ఈటోర్నమెంట్‌లో తన ప్రత్యర్థులకు ఒక్క సెట్ మాత్రమే కోల్పోవడం విశేషం. సెమీ ఫైనల్లో సౌరవ్ 11-9, 5-11, 11-1, 11-2తో ఆస్ట్రేలియాకు చెందిన రైస్ డౌలింగ్‌పై, క్వార్టర్ ఫైనల్లో 11-6, 11-6, 11-5తో దక్షిణ కొరియాకు చెందిన మిన్యూ లీపై, రెండో రౌండ్‌లో 11-8, 11-2, 11-8తో మాల్టాకు చెందిన కిజాన్‌పై గెలుపొందాడు. రెండో సీడ్‌గా బరిలోకి దిగిన సౌరవ్‌కు తొలి రౌండ్‌లో బై లభించింది. 2003లో ప్రొఫెషనల్ స్క్వాష్ అసోసియేషన్ (పీఎస్ఏ) టూర్‌లో అరంగేట్రం చేసిన సౌరవ్ ఇప్పటివరకు 11 పీఎస్ఏ సింగిల్స్ టైటిల్స్ సాధించాడు. 18 టోర్నీలలో రన్నరప్‌గా నిలిచాడు.



## ఇంటర్నేషనల్ ఛాలెంజ్ టోర్నీలో రన్నరప్‌గా భారత్ షట్లర్ ఉన్నతి

### ఇండోనేసియా చేతిలో ఓటమి



**న్యూఢిల్లీ:** సింగపూర్ ఇంటర్నేషనల్ చాలెంజ్ టోర్నమెంట్‌లో భారత యువ షట్లర్ ఉన్నతి హుడా రన్నరప్‌గా నిలిచింది. సింగపూర్‌లో జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో నాలుగో సీడ్ ఉన్నతి 17-21, 16-21 పాయింట్ల తేడాతో ఇండోనేసి యాకు చెందిన రుజానా చేతిలో పరాజయం పాలైంది. 42 నిమిషాల్లో ముగిసిన పోరులో ఉన్నతి వరుస గేమ్‌ల్లో ఓడింది. టోర్నీ ఆసాంతం రాణించిన ఉన్నతి రెండో రౌండ్‌లో ఆసియా క్రీడల పతక విజేత, ఆస్ట్రేలియాకు చెందిన సయిన కవాకమిను ఓడించింది. సెమీఫైనల్‌కు చేరే క్రమంలో చైనీస్ తైపీకి చెందిన ఇద్దరు షట్లర్లు సైయాంగ్ స్యూన్ లిన్, యీ టింగ్‌పై కూడా ఉన్నతి విజయాలు సాధించింది. సెమీఫైనల్లో ఉన్నతి 18-21, 21-19, 22-20తో వియత్నాంకు చెందిన థి ట్రాంగ్ వు ను చిత్తు చేసింది. తొలి గేమ్‌లో పరాజయం పాలైన తర్వాత తిరిగి పుంజుకున్న ఉన్నతి హోరాహోరీ పోరులో చక్కటి విజయంతో ఫైనల్ చేరింది. అయితే తుది పోరులో యువ షట్లర్ అదే జోరు కనబర్చలేక రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఇక ఇదే టోర్నీలో భారత్‌కు చెందిన మరో యువ షట్లర్ దేవిక సిహాగ్ క్వార్టర్ ఫైనల్లో ఓటమి పాలైంది.

## ఆట

## ఛాంపియన్స్ ట్రోఫీలో.. లోపాలే పాక్ ఫెయిల్యూర్స్

### చెత్తగా బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ — పాకిస్థాన్ ఓటమికి ఇవే కారణాలు



**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో కీలకమైన మ్యాచ్‌లో పాకిస్తాన్ 6 వికెట్ల తేడాతో భారత్ చేతిలో పరాభవం చెందింది. ఈ విజయంతో, భారత జట్టు సెమీఫైనల్స్‌ల్లోకి అడుగుపెట్టింది. ఈ ఐసీసీ టోర్నమెంట్‌లో ఆతిథ్య పాకిస్తాన్ పరిస్థితి దయనీయమైంది. ఇండియాతో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ ఓడిపోవడానికి జట్టులో లోపాలు కారణమయ్యాయి. మ్యాచ్ ప్రారంభంలో పాకిస్తాన్ భారత్ పై పైచేయి సాధించినట్టు కనిపించింది. కానీ, బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ వంటి అన్ని విభాగాల్లోనూ ఒక్కొక్కటిగా లోపాలు బయటపడ్డాయి. బాబర్ ఆజం ఓపెనింగ్ బ్యాటింగ్‌లో విఫలం కావడం ప్రధాన కారణం. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ జట్టు ఆరంభం చాలా దారుణంగా ఉంది. బాబర్ ఆజం, ఇమామ్ ఉల్ హక్ నెమ్మదిగా ఆరంభించారు. దీని కారణంగా పవర్ ప్లేలో జట్టు స్కోరు చాలా తక్కువగా ఉంది. అలాగే, వన్డే సగటు 50 కంటే ఎక్కువ ఉన్న అనుభవజ్ఞుడైన బ్యాట్స్‌మన్ బాబర్ 23 పరుగులు చేసిన తర్వాత ఔటయ్యాడు. ఆ తర్వాత వెంటనే, ఇమామ్ కూడా రనౌట్ గా పెవిలియన్ కు చేరాడు. ఇక పవర్ ప్లేలోనే కాకుండా మిడిలార్డర్‌లో కూడా పాకిస్తాన్ బ్యాటింగ్ చాలా నెమ్మదిగా సాగింది. మహ్మద్ రిజ్వాన్, షకీల్ మూడోసారి 104 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు, కానీ దాని కోసం 144 బంతులు ఎదుర్కొన్నారు. దీని కారణంగా, ఒత్తిడి చాలా పెరిగింది. పరుగులు సాధించడానికి ప్రయత్నిస్తూ ఒకరి తర్వాత ఒకరు బ్యాట్స్‌మెన్ వరుసగా పెవిలియన్‌కు చేరారు. అలాగే పాక్ తన ఫాస్ట్ బౌలింగ్ పట్ల చాలా గర్వంగా ఉంటుంది. ఆ జట్టు ప్రధాన బలాల్లో పేస్ బౌలింగ్ అటాక్ ఒకటి. కానీ పాక్ పేస్ అటాక్ కూడా భారత బ్యాట్స్‌మెన్ ముందు పనిచేయలేదు. ప్రారంభం నుండే శుభ్ మన్ గిల్, రోహిత్ శర్మలు బౌండరీలు బాదడం మొదలుపెట్టారు. షాహీన్ షా, నసీమ్ షా బౌలింగ్ ను సైతం రఫ్ఫాడించారు. షాహీన్ రోహిత్‌ను అవుట్ చేసినప్పటికీ, అప్పటికి చాలా ఆలస్యమైంది. మరోపక్క భారత్‌తో పోలిస్తే స్పిన్ బౌలింగ్ సాధారణమే. మిడిలార్డర్‌లో భారత బ్యాట్స్‌మెన్‌ను పాకిస్తాన్ జట్టు అవుట్ చేయలేకపోయింది. స్పిన్ బౌలింగ్‌లో నాణ్యత కనిపించలేదు. అయితే, అబ్రార్ మంచి బంతితో శుభ్‌మన్ గిల్‌ను ఖచ్చితంగా అవుట్ చేశాడు. కానీ అతని బౌలింగ్ భారత స్పిన్నర్ల మాదిరిగా ప్రభావం చూపించలేదు. కాగా విరాట్ కోహ్లీని అవుట్ చేయడంలో విఫలమైంది. పాక్‌పై కోహ్లీ బ్యాట్ ఎప్పుడూ పనిచేస్తుంది. మరోసారి అదే జరిగింది. ఈ సారి కోహ్లీ 100 పరుగుల ఇన్నింగ్స్ తో భారత్ ను గెలిపించాడు. ఈ మ్యాచ్‌కు ముందు విరాట్ అంత ఫామ్‌లో లేడు. అయినప్పటికీ, కోహ్లీని అవుట్ చేయడానికి పాకిస్తాన్ వద్ద ఎటువంటి ప్రణాళిక ఉన్నట్లు అనిపించలేదు. ఏ బౌలర్ కూడా కోహ్లీని అడ్డుకోలేకపోయారు. ఇదే సమయంలో భారత్ ఫీల్డింగ్ లో కొన్ని తప్పిదాలు చేసినప్పటికీ బౌలింగ్, బ్యాటింగ్‌లో అదరగొట్టడంతో పాకిస్తాన్ ఓటమి నుంచి తప్పించుకోలేకపోయింది.

## కబడ్డీ ఛాంపియన్స్‌గా సర్వీసెస్

### ఉత్కంఠ పోరులో రైల్వేస్‌పై 6-4తో విజయం



**న్యూఢిల్లీ:** ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగిన జాతీయ సీనియర్ కబడ్డీ చాంపియన్‌షిప్‌లో సర్వీసెస్ జట్టు విజేతగా అవతరించింది. కటక్‌లో జరిగిన తుదిపోరులో సర్వీసెస్ జట్టు టైబ్రేక్‌లో 6-4 పాయింట్ల తేడాతో రైల్వేస్‌పై విజయం సాధించింది.

నువ్వా నేనా అన్నట్లు సాగిన పోరు నిర్ణీత సమయంలో 30-30 పాయింట్లతో సమం అయింది. దాంతో విజేతను తేల్చేందుకు టైబ్రేక్ నిర్వహించగా, సర్వీసెస్ రెండు పాయింట్లతో పైచేయి సాధించింది. ప్రో కబడ్డీ లీగ్ స్టార్ నవీన్ కుమార్ సారథ్యంలో బరిలోకి దిగిన సర్వీసెస్ జట్టు టోర్నీ ఆసాంతం కనబర్చిన నిలకడనే ఫైనల్లోనూ కొనసాగించింది. పీకేఎల్ 11వ సీజన్ విజేతలైన జైదీప్ దహియా, రాహుల్ సర్వీసెస్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

అంతకుముందు సెమీఫైనల్లో సర్వీసెస్ 43-35 పాయింట్ల తేడాతో పంజాబ్‌పై విజయం సాధించగా, మరో సెమీస్‌లో రైల్వేస్ 42-34 పాయింట్ల తేడాతో ఉత్తరప్రదేశ్‌పై గెలుపొందింది.

## ఇపిఎఫ్‌ఓ భేటీపైనే ప్రైవేట్ ఉద్యోగుల ఆశలు..



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచడానికి ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్‌ఓ) అందించే సేవలను ఆధునికీకరించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) కోసం ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లపై వడ్డీ రేటును ఖరారు చేయడానికి ఇపిఎఫ్‌ఓకు సంబంధించిన అత్యున్నత నిర్ణయాధికార సంస్థ అయిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ) ఫిబ్రవరి 28న సమావేశమవుతుంది. సీబీటీ సమావేశం ప్రతి త్రైమాసికంలో నిర్వహిస్తూ ఉంటారు. కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రి అధ్యక్షతన ఏర్పడిన సీబీటీలో ఉద్యోగి సంఘాలు, కార్మిక సంఘాల ప్రతి నిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రభుత్వ అధికా రులు కూడా ఉంటారు. ఇపిఎఫ్‌ఓ ప్రస్తుతం ప్రావి డెంట్ ఫండ్ డిపాజిట్లపై 8.25 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. అయితే సీబీటీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కూడా అదే రేటును కొనసాగించేందుకు నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పలు నివేదికలు సూచిస్తున్నాయి. ఈ రేటును ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదించడానికి ముందు ఫిబ్రవరి 28న సీబీటీ ఆమోదించాల్సి ఉంటుంది. 2023-24 ఆర్థిక సంవత్స రానికి ప్రస్తుతం 8.25 శాతం అందించే ఈ రేటు గత మూడు సంవత్సరాలలో ఇపిఎఫ్‌ఓ అందించే అత్యధిక వడ్డీ రేటుగా ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేటు 8.15 శాతం అందించగా, ఇటీవలి కాలంలో అత్యల్ప రేటు 2021-22లో 8.10 శాతమే అందించింది. గత దశాబ్దం కాలంలో ఇపిఎఫ్‌ఓ తరచుగా వడ్డీ రేట్లను మారుస్తోంది 2010-11లో అత్యధికంగా 9.50 శాతం వడ్డీ రేటును అందించింది. 2019 2021 మధ్య వడ్డీ రేట్లు 8.50శాతం వద్ద స్థిరంగా ఉన్నాయి. కోట్లాది మంది ఇపిఎఫ్‌ఓ సభ్యులకు రాబడిలో స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ఇపిఎఫ్‌ఓ డిపాజిట్లపై స్థిర వడ్డీ రేటును అందించాలని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది.

## 8 నెలల కనిష్టానికి సెన్సెక్స్

**ముంబై, ఫిబ్రవరి 24:** దేశీయ మార్కెట్ల లో బేర్ పట్టు కొనసాగుతోంది. ట్రంప్ టారిఫ్ భయాల నుంచి సూచీలు కోలుకోవట్లేదు. దీనికి తోడు భౌగోళిక రాజకీయ పరిస్థితులు, విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు మార్కెట్లను మరింత ఒత్తిడిలోకి నెట్టేస్తున్నాయి. దీంతో సోమవారం ఏకంగా 8 నెలల కనిష్టాలకు పడిపోగా, ఈ ఒక్క రోజే దాదాపు రూ.4 లక్షల కోట్లకుపైగా ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. చివరికి సెన్సెక్స్ 856.66 పాయింట్లు నష్టపోయి 74,454.41 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 242.55 పాయింట్లు నష్టపోయి 22,553.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 4 పైసలు నష్టపోయి రూ.86.72 వద్ద స్థిరపడింది. ఆటో, ఫార్మా, ఎఫ్ఎంసిజి మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు కుదేలయ్యాయి. ముఖ్యంగా ఐటి, మెటల్, టెలికం సూచీలు 2 శాతం మేర పతనమయ్యాయి. నిఫ్టీలో విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టిసిఎస్, టాటా స్టీల్ వంటి షేర్లు కూడా నష్టాలను చవిచూశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఐషర్ మోటార్స్, డాక్టర్ రెడ్డీస్, హీరో మోటార్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభపడ్డాయి. విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. అమెరికాలో ట్రంప్ అధిక టారిఫ్‌ల అమలుతో అక్కడ ద్రవ్యోల్బణం ఎక్కువగా నమోదు కావొచ్చని, దాంతో బాండ్ల ప్రతిఫలాలు పెరిగి భారత్ వంటి వర్ధమాన విపణుల్లో విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపబోరని బ్రోకరేజీ సంస్థ నోమురా అంచనా వేస్తోంది. ఇది సూచీల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ అనిశ్చితులు నెలకొన్నాయి. ఇవి ఇప్పుడప్పుడే సద్దుమణిగేలా కనిపించట్లేదు. ఇక రూపాయి పతనం, అమెరికా డాలర్ రిజర్వ్‌లు తగ్గడం, దేశీయంగా కార్పొరేట్ సంస్థల డిసెంబరు త్రైమాసిక ఫలితాలు బలహీనంగా ఉండడం, జిడిపి వృద్ధిపై ఆందోళనలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలహీనపరుస్తున్నాయి.




## వాణిజ్యం

## క్వాలిటీ పవర్ ఐపిఒ లిస్టింగ్

**ముంబై, ఫిబ్రవరి 24:** సోమవారం కూడా స్టాక్ మార్కెట్‌లో భారీ క్షీణత వాతావరణం నెలకొంది. ఉదయం ట్రేడింగ్ సెషన్‌లోనే బిఎస్‌ఇ సెన్సెక్స్ దాదాపు 700 పాయింట్లు పడిపోయింది. దీంతో దాదాపు రూ.5 లక్షల కోట్ల పెట్టుబడిదారులు నష్టపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా ఎనర్జీ ట్రాన్సిషన్ ఎక్విప్‌మెంట్ తయారీదారి క్వాలిటీ పవర్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్స్ (క్వాలిటీ పవర్) ఐపిఒ రిటర్న్ ఇచ్చింది. దీని షేర్లు రూ. 7.05 లేదా 1.66 శాతం ప్రీమియంతో బిఎస్‌ఇలో లిస్ట్ అయ్యింది. ఐపిఒ ద్వారా రూ.10 ఫేస్ వాల్యూ ఉన్న కంపెనీ షేరు రూ.425కి అందుబాటులోకి




వచ్చింది. బిఎస్ఇలో కంపెనీషేర్లురూ.432.05 వద్ద లిస్టయ్యాయి. ఇది దాని అత్యున్నత స్థాయి. అయితే కొద్ది కాలంలోనే, దాని షేర్లు రూ.415.85కి పడిపోయాయి. 1.18 శాతం ప్రీమియంతో రూ.430 వద్ద ఎన్ఎస్ఇలో లిస్ట్ అయ్యింది. క్వాలిటీ పవర్ ఐపిఒ రెండు వారాల క్రితం అంటే శుక్రవారం (14 ఫిబ్రవరి 2025) నాడు ప్రారంభమైంది. గత మంగళ వారం (18 ఫిబ్రవరి 2025) ముగిసింది. క్వాలిటీ పవర్ ఐపిఒ ధర బ్యాండ్‌ను ఒక్కో షేరుకు రూ.401-425గా నిర్ణయించింది. హై వోల్టేజ్ ఎలక్ట్రిక్ పరికరాలు అలాగే పవర్ సొల్యూషన్స్ సంబంధిత ఉత్పత్తులను తయారు చేసే ఈ కంపెనీ ఐపిఒ ద్వారా రూ.858.70 కోట్లు సేకరించాలని ప్రణాళికవేసింది. ఇందులో రూ.225 కోట్ల విలువైన కొత్త షేర్లు జారీ చేసింది. అదనంగా, ఇప్పటికే ఉన్న 1.49 కోట్ల షేర్లను కూడా అమ్మకానికి ఉంచారు. క్వాలిటీ పవర్ ఐపిఒ దాదాపుగా ఆశించిన సబ్‌స్క్రిప్షన్ పొందలేదు. బిఎస్ఇ డేటా ప్రకారం, ఐపిఒ 1,11,12,530 షేర్లకు గాను 1,43,31,330 షేర్లకు బిడ్లను అందుకుంది. పబ్లిక్ ఇష్యూ మొత్తం 1.29 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది.

## ఇంటర్నెట్ లేకుండానే యుపిఐ చెల్లింపులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** ఇంటర్నెట్ కనెక్షన్ లేకుండా, యూపిఐ చెల్లింపులు చేయడం సాధ్యం కాదని అందరూ అనుకుంటారు. కానీ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ప్రారంభించిన 'స్టార్99హ్యాష్' సర్వీస్ ద్వారా ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం లేకుండానే లావాదేవీలను పూర్తి చేయవచ్చు. ఇంటర్నెట్ కనెక్షన్‌లేకుండా యుపిఐ ట్రాన్సక్షన్ ఎలా చేయాలో చూద్దాం. 'స్టార్99హ్యాష్' సర్వీస్ ద్వారా ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం లేకుండానే, బ్యాంక్ బ్యాలెన్స్ చెక్ చేసుకోవచ్చు. ఇంటర్‌బ్యాంక్ ఫండ్ బదిలీ చేయవచ్చు. యుపిఐ పిన్‌ను సెట్ చేసుకోవచ్చు, మార్చుకోవచ్చు. అయితే యుపిఐచెల్లింపులు చేయాలంటే కొన్ని టిప్స్ పాటించాల్సి ఉంటుంది. మీ బ్యాంకు ఖాతాకు లింక్ అయిన రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుంచి 'స్టార్99హ్యాష్'కు డయల్ చేయాలి. డయల్ చేసిన తర్వాత భాషను ఎంచుకోవాలి. మీ బ్యాంకు పేరును ఎంటర్ చేసిన తర్వాత, మీ మొబైల్ నంబర్‌కు లింక్ అయిన బ్యాంకు ఖాతాల జాబితా కనిపిస్తుంది. కావాల్సిన ఖాతాను ఎంచుకోవాలి. ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయడానికి డెబిట్ కార్డు చివరి ఆరు అంకెలు, గడువు తేదీని ఎంటర్ చేయాలి. యుపిఐ పిన్ నంబర్ సెట్ చేయక పోతే, సెట్ చేసుకోవాలి. మీ ఫోన్‌లో 'స్టార్99హ్యాష్' డయల్ చేసిన తర్వాత డబ్బు పంపడానికి ఆప్షన్ ఎంచుకోవాలి. ఆ తర్వాత ఎవరికైతే డబ్బు పంపించాలనుకుంటున్నారో. వారి యుపిఐ ఐడి, బ్యాంకు ఖాతా నంబర్ ఎంటర్ చేయడానికి కావాల్సిన ఆప్షన్ ఎంచుకోవాలి. మీరు పంపించాలనుకున్న మొత్తాన్ని ఎంటర్ చేసిన తర్వాత, లావాదేవీలను ధృవీకరించడానికి పిన్ నంబర్ నమోదు చేయాలి.




## మెక్సికో ఆపిల్ ప్లాంట్లు యుఎస్‌కు తరలింపు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 24:** మెక్సికోలోని ఆపిల్ సంస్థ యూనిట్లను అమెరికాకు తరలించే యోచనలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేసింది. టిమ్‌కుక్ మెక్సికోలో రెండు ప్లాంట్లను నిలివేశారని, దానికి బదులుగా అమెరికాలో ఉత్పత్తులను తయారు చేస్తారని అమెరికా గవర్నర్ల సదస్సులో ట్రంప్ పేర్కొన్నారు. పెరుగుతున్న ట్యారిఫ్ ఒత్తిళ్లు కొనసాగుతున్న అమెరికా-చైనా వాణిజ్య వివాదానికి ప్రతిస్పందనగా ఈ మేరకు నిర్ణయాలు తీసుకుంటున్నట్లు కొందరు చెబుతున్నారు. అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల టిమ్‌కుక్ ట్రంప్‌తో వైట్ హౌజ్‌లో సమావేశమయ్యారు. చైనాలో చూపిన తన తయారీ నుంచి భారీగా వివిధ దేశాలకు ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. అందులో కొంతభాగం అమెరికా ఎగుమతి అవుతోంది. అయితే ఇటీవల అమెరికా- చైనాల మధ్య సుంకాల విషయంలో తీవ్ర చర్చ సాగుతున్న నేపథ్యంలో టిమ్ కుక్ ట్రంప్ బేటీ అయ్యారు. కానీ గతంలో మాదిరి కాకుండా ఈసారి ఆపిల్‌కు ఎలాంటి మినహాయింపులు ఉండవని ట్రంప్ సంకేతాలు ఇచ్చినట్లు, ఈ ఆలోచన ట్రంప్ కుక్‌తో సమావేశమైన మరుసటి రోజే యూఎస్‌కు తయారీ ప్లాంట్ తరలింపు ప్రకటన చేయడం చర్చనీయాంశం అయింది. అమెరికాలో వందల మిలియన్ డాలర్లు పెట్టుబడి పెడతానని కుక్ హామీ ఇచ్చినట్లు ట్రంప్ తెలిపారు. ఈ పెట్టుబడి ఉద్యోగాలను సృష్టిస్తుంది. యూఎస్ సరఫరా గొలుసును బలపరుస్తుంది. ఉత్పత్తిని పునరుద్ధరించడం, బాహ్య ఆర్థిక ఒత్తిళ్ల నుంచి కీలక పరిశ్రమలను రక్షించేందుకు నిర్ణయించిన నిర్ణయాలు తన పరిపాలన విస్తృత లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయని ట్రంప్ అభిప్రాయపడ్డారు. ఆపిల్‌పై ప్రభావం ట్రంప్‌కు సంబంధించి ఆపిల్ ఇంకా అధికారిక ప్రకటన చేయనప్పటికీ, తయారీ కార్యకలాపాలను అమెరికాకు తరలించడం ద్వారా దిగుమతి సుంకాల ప్రభావం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తుంది. ఇది లాభాల మార్జిన్లు, ధరలను ప్రభావితం చేస్తుంది. ఈ వ్యూహాత్మక మార్పు ఉద్యోగాల కల్పనతో పాటు అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని కొందరు అంచనా వేస్తున్నారు.



## ఎయిర్‌టెల్ కస్టమర్లకు ఆపిల్ టివిప్లస్

**ముంబై, ఫిబ్రవరి 24:** కస్టమర్లకు మెరుగైన కంటెంట్ సేవలు అందించేందుకు ప్రముఖ టెలికం సంస్థ ఎయిర్‌టెల్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తమ వినియోగదారులకు ఆపిల్ టివి ప్లస్, ఆపిల్ మ్యూజిక్ కంటెంట్ సేవలను అందు బాటులోకి తీసుకొస్తోంది. దీని కోసం టెక్ దిగ్గజం ఆపిల్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ మేరకు ఎయిర్‌టెల్ సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ సదుపాయం ఎయిర్‌టెల్ వైఫై, పోస్ట్‌పెయిడ్ కస్టమర్లకు అందుబాటులో ఉండనుంది. రూ.999 అంతకంటే ఎక్కువ ధర ఉన్న ప్లాన్లపై వైఫై యూజర్లు ఆపిల్ టివిప్లస్ కంటెంట్‌ను వీక్షించొచ్చు. పోస్ట్ పెయిడ్ యూజర్లయితే ఇదే ప్లాన్లపై ఆపిల్ టివిప్లస్ కంటెంట్‌తో పాటు అదనంగా ఆరు నెలల పాటు ఉచితంగా ఆపిల్ మ్యూజిక్ యాక్సెస్‌ను పొందవచ్చని కంపెనీ ఆ ప్రకటనలో పేర్కొంది. కాగా గతేడాది ఆగస్టులోనూ ఎయిర్‌టెల్ కంపెనీ, ఆపిల్‌తో ఇదే తరహా ఒప్పందం కుదుర్చుకుంది. అప్పుడు ఎక్స్‌ట్రీమ్ ప్రీమియం సబ్‌స్క్రైబర్లకు ఆపిల్ టివిప్లస్, ఆపిల్ మ్యూజిక్ కంటెంట్‌ను అందు బాటులోకి తీసుకొచ్చింది. తాజా నిర్ణ యంతో సాధారణ వైఫై, పోస్ట్‌పెయిడ్ యూజర్లూ ఈ సేవలు పొందొచ్చు. దీంతో కస్టమర్లు హాలీవుడ్, అవార్డ్ విన్నింగ్ సినిమాలు వీక్షించొచ్చు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 Air Surcharge: Delhi : 40 Ps.